THE ANDHRA PATRIKA, MADRAS.



అరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్ర పత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పీఠవర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేగణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో ధాంద్రమాన, దృక్సిద్ధాంతాలప్రకారం గుర్తింపబడిన రెండుపద్ధతులతిథి, నక్షత్రాదులు వేర్వేరుగాచూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేదపా కొనువారి పేరునామ ముద్రపత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయుండి :
మేనేజరు - ఆంధ్ర పత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 | సంపుటం 37. సంచిక నెం. 318 | వికృతి సం॥ మాఘ శు॥ చతుర్దశి మంగళవారం 20-2-1951 | విడిపత్రిక వెల 1 అణా.

'మధ్యరంగంలో సమితి సేనలదే పైచెయ్యి'

అష్టమ సైన్యాధిపతిప్రకటన: సెవూల్‌కు ఆగ్నేయంగా బ్రిటిష్ ముందంజ

లష్టమసైన్య కార్యాలయం (కొరియా), ఫిబ్రవరి 19 : కొరియా మధ్యరంగంలో కమ్యూనిస్టు సేనల ఎదురుదాడిని విఫలంచేసిన సమితి సేనలదే ప్రస్తుతం పైచెయ్యిగా వున్నదనీ, తమ బలాలు తిరిగి విజృంభిస్తున్నవనీ అష్టమ సైన్యాధిపతి జనరల్ రిడ్జివే నేడు ప్రకటించాడు.

కమ్యూనిస్టు దాడి వైఫల్యం

ఉభయవర్గములకు గల బలాబలములను రహస్య ఓటింగుపద్ధతిని తెలుసుకొని, గెల

(2-వ పేజీ చూడుడు)

వాన్జూవద్ద సమీకరణ

టోకియో, ఫిబ్రవరి 19: చెఫాన్, వాన్జూ ప్రాంతాలలో కమ్యూనిస్టులు తమ సైన్యాలను సమీకరిస్తున్నట్లు కొరియా మధ్య రంగంనుంచి వార్తలు వస్తున్నాయి గాని, వారు ఇప్పట తిరిగి పెద్ద ఎత్తున దండయాత్రకు దిగుతారని

(2 వ పేజి చూడుడు)

ఇండో, పాకిస్తాన్ వాణిజ్య పునరుద్ధరణ

కరాచిలో భారతప్రతినిధివర్గం

కరాచీ, ఫిబ్రవరి 18: ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వాణిజ్యసంబంధాలు పునరుద్ధరించే నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వంతోసంభాషణలు జరపడానికై అయిదుగురుసభ్యులున్న భారతరాయబారవర్గం ఢిల్లీనుండి నేటి అపరాహ్నాంకంచిచేరుకున్నది. ఈ సంభాషణలు రేపు ప్రారంభమౌతవి.

భారతప్రభుత్వ మంత్రివర్గానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ ఎన్. రాఘవన్ పిళ్ళే యీ రాయబారవర్గానికి నాయకుడుగా ఉన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వ తాత్కాలిక కార్యదర్శి ఎమ్. ఇక్రీముల్లా పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి నాయకుడుగా ఉంటారు. ఇప్పటి ఏర్పాట్లననుసరించి యీ సంభాషణలు అయిదురోజులపాటు జరుగుతవని తెలుస్తున్నది.

మే నెలలో పంచవర్ష ప్రణాళిక సమర్పణ

పార్లమెంటులో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : పంచవర్ష ప్రణాళికపై ప్లానింగ్‌కమిషన్ నివేదిక మే నెల చివరిభాగంలో ప్రభుత్వానికి సమర్పించబడుతుందనీ, పార్లమెంటు వచ్చే సమావేశంలో అది పార్లమెంటుకి ప్రతిపాదించబడుతుందనీ భారతప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో వెల్లడించారు.

"ఈ నివేదిక దేశపు సమాజసంపదలు, ఆర్థికసంపదలు, అభివృద్ధికిగల అవకాశాలను వివరిస్తుంది. ప్రభుత్వపరిపాలన, పథకాలను నిర్వహించడానికి కేంద్రంలో ఉండవలసిన వ్యవస్థ, రాష్ట్రప్రజల సహకారం, వ్యవసాయ సంస్కరణ, గృహపరిశ్రమల అభివృద్ధి, పరిశ్రమల భవిష్యత్తు, ఖనిజసంపదల పాదుపు, నీటిపారుదల, విద్యుచ్ఛక్తిఅభివృద్ధి, విద్యావిధానం, సాంఘిక సహాయకార్యక్రమాలు మొదలైనవాటిని గురించి సిఫార్సులను చేస్తుంది. ఈ ప్రణాళిక 5 సం॥ లే ఉండాలని మొదటనిశ్చయించ బడినది కాని, తర్వాత కొలంబోపథకంతో సమన్వయంచేసే నిమిత్తం మరొక సం॥ పొడిగించబడినది.

"1951-52, 1952-53 సం॥ లకు అభివృద్ధి పథకాలను సమర్పించవలసినదనీ, 1955-56 లో అంతమయే 5 సం॥ లకు స్థూలంగాపథకాలను ప్రతిపాదించమనీ రాష్ట్రప్రభుత్వాలు కోరబడినవి. కొన్ని నివేదికలు అందినవి. వాటిమీద పరిశీలన జరుగుతున్నది." అని ఆయన వివరించారు.

పడేళ్లలో విమానాలను నడిపే యంత్రాలు

సెటిల్ (వాషింగ్టన్). ఫిబ్రవరి 18: మరి పది సంవత్సరాలలో ఆటొమాటిక్ యంత్రాల సహాయంలో మానవులకన్న ఎక్కువ నైపుణ్యంతో, ఎక్కువ వేగంగా విమానాలు నడుపవచ్చునని లాస్‌ఏంజిలిస్‌లోని వైమానిక నిపుణుడు డాక్టర్ విలియమ్‌బోలే ప్రకటించారు. ఇకముందు వైమానికులు 'అనవసరమైన ఐదవు,' కాగలరని కూడా ఆయన చెప్పారు.

బ్రిటిష్ రైల్వే కార్మికులు

లండన్, ఫిబ్రవరి 18: వేలకొద్ది బ్రిటిష్ రైల్వే కార్మికులు నేటి రాత్రి సమ్మెచేస్తున్నట్లు కనిపిస్తున్నారు. అన్నిరకాల రైల్వే పని వారికి సగటున 5% జీతాన్ని పెంచుతూ అధికారులు చేసిన నిర్ణయాన్ని ప్రతిఘటిస్తూ దేశమంతటా స్థానిక రైల్వే కార్మిక సభలు తీర్మానించినవి.

కార్మిక మంత్రి శ్రీవాన్ రైల్వే యూనియన్ నాయకులతోనూ, అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతున్నారు.

డాలర్ ప్రాంతంతో ఇండియా వాణిజ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : గత సంవత్సరం సెప్టెంబరునుండి నవంబరు వరకు డాలర్ ప్రాంతంలోని దేశాలతో వాణిజ్యంలో ఇండియాకు 14,40,00,000 రూపాయల లాభం వచ్చినదని వాణిజ్యశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కరు నేడు పార్లమెంటులో ప్రకటించారు. డాక్టర్ రామ్‌మనోహర్ సింహ ప్రశ్నకు వ్రాతమూలకంగా ఇచ్చిన సమాధానంలో ఆయన ఇలా తెలియపరిచారు:-"ఆ నెలలలో ఇండియా మొత్తం 22,'93,00,000 రూపాయల విలువ కలిగిన సరకులు దిగుమతి చేసింది. ఎగుమతుల విలువ 37,33,00,000 రూపాయలు."

ఆంధ్రకాంగ్రెస్ తగాదాల పరిష్కార యత్నం

శ్రీ రంగా-గోపాలరెడ్డిగార్ల చర్చలు

మొన్నపట్నం, ఫిబ్రవరి 19: మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీవజవాడ గోపాలరెడ్డి గారితో రాజీ సంప్రదింపులకు ఎన్. జి. రంగాగారు విజయవాడనుంచి కారులో బయలుదేరి నేటి అపరాహ్ణము ఇచ్చటికి వచ్చినారు.

సాయంత్రం అయిదున్నర గంటలకు శ్రీ గోపాలరెడ్డిగారు రంగాగారిని వుడ్‌లాండ్స్‌లో కలుసుకున్నారు. అక్కడ్నుంచి ఉభయులు సంప్రతింపులు కొనసాగించుటకు అడయార్ వెళ్లిరి. రాత్రికి గోపాలరెడ్డిగారు రంగాగారికి కన్నెమెరాలో విందు చేస్తున్నారు.

రంగా - కళా వెంకట్రావు గార్లు ఉభయులూ గాక ఉభయులకు సమ్మతమైన అభ్యర్థిని ఆం. రా. కాం. అధ్యక్షులుగ పెట్టుకొనుటకు రంగాగారికి సమ్మతమేమో తెలుసుకోవలసివచ్చినగా గోపాలరెడ్డిగారు ఢిల్లీకి మధ్యవర్తిద్వారా రాయబారి మంపినసంగతి ఆంధ్ర పత్రికా పాఠకులకు విదితమే. ఆ మధ్యవర్తి కంగల్లు కోదండరామరెడ్డిగారు, ఢిల్లీలో రంగాగారికి ఆ రాత్రిమూచనల తెలియచేసిరి. గోపాలరెడ్డిగారితో మాట్లాడివెళ్లిన [redacted] డ్డిగారు, రంగాగారికి అంగతల తెలియచేసిరి. రంగాగారు, లచ్చన్న, అన్నె అంజయ్య, కాకాని వెంకటరత్నం, బలరామకృష్ణయ్య, మున్నగు సహచరులతో రాజీ ఎంతవరకు సాధ్యమో చర్చించిరి.

నిన్నను యన్. వి. రామానాయుడుగారు గోపాలరెడ్డి గారితో రాజీ సంగతులగూర్చి మాట్లాడి రంగాగారు నేడు మద్రాసుకు రాజీ సంప్రదింపులకు రానున్నారని తెలిపిరని అభిజ్ఞ వర్గాలద్వారా తెలియుచున్నది. మొన్న, అటుమొన్న కొమ్మారెడ్డి సూర్యనారాయణ, దొమ్మేటి రంగారావుగారలు గోపాలరెడ్డిగారిని దర్శించి సంప్రదింపులు జరిపిరి.

కామరూప జిల్లాలో కమ్యూనిస్టులతో సైనిక సంఘర్షణ

గౌహతీ, ఫిబ్రవరి 19 : అస్సాములో కామరూప జిల్లాలో కమ్యూనిస్టులను అరెస్టు చేయుటకై జనవరి మాసంలో మిలిటరీ సైనికులు అన్వేషణ సాగించిరి.

గౌహతీకి కొలదిమైళ్ళ దూరములో జయితీయా కొండలలోను, ఖాసీకొండలలోను సైనికులకును, కమ్యూనిస్టు దుండగీడులకును తుపాకులతో యుద్ధం శనివారం రాత్రి జరిగింది. ఒకనికి గాయములయ్యెను. అతడు తర్వాత అరెస్టు చేయబడెను. అతని వశమందొక స్టెన్ తుపాకీ కలదు. ఈ అన్వేషణ ఆరంభమైనవిమ్మట ఇదే మొదటి పోరాటం. మిగిలిన దుండగీండ్లు అడవులలోనికి పారిపోయిరి. సోల్జరులు వారిని వెంటాడుతు వచ్చుచున్నారు. ఆ ప్రాంతములో కమ్యూనిస్టుల తాలూకు దుండగుండు సామగ్రి దొరికెను.

ఈ అన్వేషణ ఆరంభమైననాటి నుండి యింతవరకు 500 మంది అరెస్టు చేయబడిరి.

సంఘ విద్రోహులను అణచడంలో ప్రభుత్వానికి సోషలిస్టుల తోడ్పాటు

కాంగ్రెస్‌లో తమ పార్టీ చేరదని జయప్రకాశ్ ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 19: సోషలిస్టు నాయకుడు జైప్రకాశ్ నారాయణ్ మాట్లాడుచు ఐక్యతా తీర్మానములు, ఆహ్వానములవల్ల ప్రయోజనములేదనియు, కాంగ్రెసు అనుసరించుచున్న విధానములలో సంపూర్ణ పరివర్తనము జరుగవలెననిరి. రాజకీయములతో సంబంధములేని పలు సమస్యల పరిష్కారమునకు ప్రభుత్వముతో సహకరించుటకు సోషలిస్టుపార్టీ సిద్ధముగయున్నదంటూ అయితే మా సహకారము వాంఛించుచున్నట్లు కనిపించుటలేదనీ ఉపన్యాసములుచేయుట ఒకఎత్తు, ఆచరణలో పెట్టుట మరొకటియని శ్రీ జైప్రకాశ్ చెప్పెను.

లంచగొండితనము, బ్లాక్‌మార్కెటు, కులతత్వముల నిర్మూలనకు సోషలిస్టుపార్టీ కాంగ్రెసు, ప్రభుత్వములతో సహకరించుటకు సిద్ధముగ యున్నదనియు, పండిట్ నెహ్రూ ఒక కార్యక్రమము ఇచ్చిన అమలుజరుపుటకు తాను రిక్రూటింగ్ సార్జెంటుగవుండి పనిచేసెదనని శ్రీ జైప్రకాశ్ అనిరి.

సోషలిస్టు నాయకుడు నిన్న సాయంత్రము హైకోర్టు బీచ్‌లో బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి: "నేను ఈ ఊళ్ళో నెలరోజులుగ ఆయుర్వేద చికిత్స కొరకు వున్నాను. ఈ సారి రాజకీయ ఉపన్యాసము ఏమీ చేయదలచుకోలేదు. కాని కొందరు మిత్రులు బలవంతం చేసినందుకు ఒప్పుకున్నాను. మీతో ముఖాముఖి మాట్లాడుట చాల సంతోషముగ యున్నది. నన్ను అనేకమంది కలుసుకొని సోషలిస్టులు ఏమి చేయుచున్నారు, కార్యక్రమము వున్నదాయని అడిగిరి. కార్యక్రమము వున్నదని చెప్పితిని. సోషలిస్టులు చేయుచున్న పనికి ప్రచారము తక్కువగ యున్నది. పత్రికలు ప్రకటించవు ఒకవేళ ప్రకటించినా సక్రమముగ ప్రకటించవు. ఈ చిక్కు ప్రపంచములో అన్ని కార్మిక పక్షములకు వున్నదే. ఇంగ్లండులో 50 సంవత్సరములనుండే పనిచేయుచు, 6 సం॥నుండి ప్రభుత్వములో వున్న కార్మిక పక్షమునకు నేడు ఒక్కదినపత్రిక యున్నది.

డా॥ మేనాన్ మాట్లాడుచు నేను ప్రపంచదేశీయ సమస్యలు గురించి మాట్లాడెదనని చెప్పిరి. ప్రపంచ వ్యవహారములు గురించి రేపు ప్రపంచ వ్యవహార కవున్సిల్లో మాట్లాడెదను. ఇవ్వాళ దేశ సమస్యలు గురించి మాట్లాడుకుందాము. దేశ సమస్యలనగానే ఏ విషయమై మాట్లాడాలో తోచుటలేదు. అన్నీ సమస్యలే. కాంగ్రెసుకు ప్రతిగ బలిష్టమైన కక్షు ఏర్పడి ప్రభుత్వము చెబట్టినగాని ఈ సమస్యలు పరిష్కారముగావు. కాంగ్రెసు అధికారములో వున్నంతవరకు దేశమునకు మోక్షములేదు. జనమునకు తినితిండి కట్టు బట్ట చూపించవలసిన బాధ్యత ప్రభుత్వముది. కాంగ్రెసు ప్రభుత్వములు

(3-వ పేజీ చూడుడు)

విదేశాంగమంత్రుల ప్రతినిధుల సమావేశం

మాస్కో, ఫిబ్రవరి 18: అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరపాలని రష్యాచేసిన ప్రతిపాదనకు బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా ప్రభుత్వాల వద్దనుండి మాస్కోలోని ఆయా రాయబార కార్యాలయాలకు ప్రత్యుత్తరాలు ఈవేళనే అందాయనీ, పాశ్చాత్య రాజ్యాల రాయబారులు ఈ ప్రత్యుత్తరాలను రష్యా విదేశాంగమంత్రి విషిన్స్కీకి సోమవారం నాడు గానీ మంగళవారంనాడు గానీ అందజేస్తారనీ తెలుస్తున్నది.

అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి ప్రాతిపదికగా ఆయా రాజ్యాల విదేశాంగ మంత్రుల ప్రతినిధులు పారిస్‌లో మార్చి 5 వ తేదీన సమావేశం కావాలని బ్రిటిష్, ఫ్రెంచి అమెరికాప్రభుత్వాలు తమ ప్రత్యుత్తరాలలో సూచించినట్లుకూడా తెలుస్తున్నది. జర్మనీని నిరస్త్రం చేయటం విషయం చర్చించడానికి అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరపాలనే రష్యా నవంబరు 8 వ తేదీన ప్రతిపాదన చేసింది; ఈ ప్రతిపాదన మీద రష్యాకు, పాశ్చాత్య రాజ్యాలకూ ఇంతవరకు మొత్తం 6 ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి.

గతసంవత్సరం దేశం మొత్తంమీద 90 బట్టల మిల్లులలో పని నిలుపుదల

పార్లమెంటులో హరికృష్ణమెహతాబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : గత సంవత్సరం దేశంలో కొంతవరకు కాని, పూర్తిగాకాని పనిలేకుండా నిలచిపోయిన బట్టలమిల్లుల సంఖ్య 90 అని కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ ఈ రోజున పార్లమెంటులో ప్రకటించారు.

ఇంకా ఇలా వివరించారు:-

"భారతదేశానికి సాలుకు తూర్పు ఇండియా రకాల పత్తి దాదాపు 36 లక్షల బేళ్ళు అవసరం.

"పాకిస్తాన్ నుండి దిగుమతులు నిలుపు చేసిన కారణంచేత మిల్లుల అవసరాలలో మూడింట రెండువంతులు మాత్రమే తీర్చడం సాధ్యమైనది."

ఖుర్షిద్ లాల్ మృతికి సంతాప సూచకంగా పార్లమెంటుచర్చ వాయిదా

నెహ్రూ, కిద్వాయ్ ప్రభృతుల సానుభూతి ప్రకటనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : నిన్న గుండెపోటువచ్చి ఆకస్మికంగా మరణించిన రాకపోక సౌకర్యాల శాఖ సహాయమంత్రి ఖుర్షీద్ లాల్‌పట్ల గౌరవసూచకంగా పార్లమెంటు ఈవేళ ప్రొద్దున 10 గం. 45 ని.కు లాంఛనంగా సమావేశం అవడమూ, సమావేశాన్ని మళ్ళీ వెంటనే వాయిదా వేయడమూ జరిగింది. పార్లమెంటు మధ్యాహ్నం 2 గం.నుండి తిరిగి సమావేశ మవుతున్నది.

ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఖుర్షీద్ లాల్ గారి గుణగణాలను ప్రస్తుతించి, వారి కుటుంబానికి సానుభూతి సందేశం పంపవలసిందిగా పార్లమెంటుకు విజ్ఞప్తిచేశారు. రఫీ అహమ్మద్ కిద్వాయ్‌గారు, స్పీకర్ మావ్‌లంకర్ గారు కూడా ఖుర్షిద్ లాల్ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ప్రసంగించారు.

నెహ్రూ జోహార్లు

"ఖుర్షీద్ లాల్ గారి మృతివల్ల మనకు సహజంగా కలిగే సంతాపం అలావుండనీ. ఆ మృతియొక్క ఆకస్మికత దానికితోడై మన మనసికి వేదనను తీవ్రతరంచేసింది. విసువనేది ఈ మనిషి ఎన్నడైనా ఎరుగునా అనిపించేటట్టు, ఎప్పుడూ చిరునవ్వుతో కనబడే ఆయన ముఖం మన స్మృతిలోంచి జన్మమధ్యంలో వెరిగిపోదు. ఆయనలోవున్న ఈ నిరంతరమైన వుత్సాహం ఆయన చేసే ప్రతి పనిలోను కూడా ప్రతిఫలితమౌతూ వుండేది. ఈయనలో వున్న ఈ విశేష గుణసంపదను గుర్తించే ప్రభుత్వం ఆయనను ఫారిన్ సర్వీసులో ఒక ప్రముఖమైన పదవికి నియమించాలని ఇటీవల నిశ్చయించటం జరిగింది; కాని ఆ ఆలోచన సఫలీకృతంకాకుండానే, ఖుర్షీద్ లాలు గారు మరణించారు; ప్రభుత్వానికీ, పార్లమెంటుకు, దేశపరిపాలనకూ కూడా ఈయన మృతివల్ల తీరని లోటుయేర్పడింది."

ఖుర్షీద్ లాల్ గారి జీవితంలోని సంస్మరణీయమైన ఘట్టాలను పేర్కొని పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:— "డెహ్రాడూన్‌లో జైలుగోడల మధ్య దాదాపు 21 సంవత్సరాలక్రితం ఆయన్ను మొదటిసారిగా నేను కలుసుకున్నాను.

ఈ 21 ఏళ్లలోను ఆయనకు వ్యక్తిగాగాని మా కందరికీ కలిసి సమిష్టిగాగాని ఎలాంటి కష్టాలూ ఆపత్తులూ వచ్చినప్పుడు కూడా ఆయన చిరునవ్వుతో అన్నిటినీ ఓర్పుగా సహించేవాడేగాని తన చిరంతన ప్రసన్నతను ఆయన కోల్పోయిన సందర్భం ఒక్కటి కూడా వున్నట్టు నాకు జ్ఞాపకంలేదు.

ఈరెండు మూడేళ్లలో మన పూర్వ సహచరులు అనేకులు ఒక్కరొక్కరే రాలిపోయారు; మృతులైపోయినవారు మృతులైపోయినకొద్దీ మిగిలినవారి కార్యభారం అధికతరం అవుతోంది. అకాల మృత్యువుచే అపహృతులైపోయిన ఈ ప్రతిభాశాలికి శ్రద్ధాపూర్వకంగా జోహారులు అర్పిస్తున్నాను. వియోగదుఃఖంచే వివశులైయున్న ఆయన కుటుంబానికి సభవారు సానుభూతి సందేశం అందజేయవలెనని కోరుతున్నాను."

తరవాతి, రఫీ అహ్మద్ కిద్వాయ్‌గారు దుఃఖబంధురమైన కంఠస్వరంతో అతిప్రయత్నంమీద మాటలు తెచ్చుకుంటు ఇలా ప్రసంగించారు:- "ఖుర్షీద్ లాల్ గారిని నిన్న రాత్రి 8గంటలకు నేను చివరసారి చూశాను. ఇంతలో ఇంత విపత్తు వాటిల్లుతుందని నేను

(2-వ పేజీ చూడుడు)

శ్రీ వేంకటేశాయ యాత్ర స్పెషల్
ఉత్తరదేశ యాత్ర
33 క్షేత్రములు — 3 వ తరగతి స్పెషల్ బోగీ — 45 రోజులు
2 పూటలు భోజనముతో సహా 3 వ తరగతి టికెట్టు రు. 290 లు.
11-5-51 తేదీని మదరాసు సెంట్రలునుండి బయలుదేరును.
జెజవాడ — సికిందరాబాదు—పంఢరి—బొంబాయి—మథుర—ఆగ్రా—ఢిల్లీ—కురుక్షేత్రము—హరిద్వారము—హృషీకేశము—అయోధ్య—ప్రయాగ—కాశి — గయ — కలకత్తా మొదలగు 33 పుణ్యక్షేత్రములు గల సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర.
11-4-51 తేదీలోగా టికెట్టు 1 కి రు. 50 లు. అడ్వాన్సు చెల్లించి మీ సీటును రిజర్వు చేయించుకొనవలెను. 30-4-51 తేదీలోగా మిగతా సొమ్ము చెల్లించి పూర్తి టికెట్టు పొందవలెను.
వివరములకు: పి. ఎస్. ప్రకాశరావు, ఆర్గనైజరు.
82, రామస్వామివీధి, మద్రాసు-1.



ధనవంతులు కండి

యుద్ధం వస్తున్నదా? క్రొత్తస్కీములవల్ల మీరు ధనవంతులు కావచ్చును. వెంటనే వ్రాయండి:

CALICO SILK Co,
P. Box No. 10b, Calcutta 1.

అపూర్వ హాస్య, వ్యంగ్య, స్టేజ నాటకం:

"సినిమా జ్వరం"

రచయిత: "మహేశ్వర్"

కొలది ప్రతులే వున్నాయి. కాపీ రు. 1/- ఏజెంట్లకి మంచి కమీషన్:

కె. జగ్గారావు,
న్యూస్ ఏజెంటు, అనకాపల్లి.

మదరాసు రేసులు 1950-51

ఫిబ్రవరి మీటింగు

21-2-51 బుధవారము

25-2-51 ఆదివారము

"బాబ్బిలి" కప్

కృతజ్ఞత

ఈనెల 8 వ తేదీన తిరుచానూరులో జరిగిన మా పెద్ద కుమారుడు చి॥ వెంకట్రావు ఉపనయన సందర్భమునను, మా రెండవ కుమార్తె చి॥ సౌ॥ రుక్మిణి చి॥ చింతకింది శోగారావుల వివాహసందర్భమునను అభినందనసందేశములు, అమూల్యమైన కానుకలు పంపిన బంధుమిత్రులందరకును మా హృదయపూర్వకమగు కృతజ్ఞతను తెలియ జేయుచున్నాము.

పుయ్యూరు, 10-2-51. | జమ్మి కృష్ణమూర్తి, జమ్మి శకుంతల,

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బెండరు నోటీసు

మద్రాసు సెంట్రల్ స్టేషనులో ప్రకటన స్థలము గురించి

మద్రాసు సెంట్రల్ స్టేషనులో ఒక ప్రకటన స్థలమును సీలువేసిన టెండర్లు మద్రాసులోని ఎం. & ఎస్. ఎం; ఎస్. వి. రైల్వేల పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు వారికి తీసుకొనబడును. సదరు స్థలము "కొలతలు: 12'-9" పొడవు, 6'-8" ఎత్తు, 3'-5" వెడల్పు. అది రోడ్డు వైపు స్టేషను లోపలికు ప్రవేశమువద్ద వున్నది. స్థలము 15-3-51 తేదీనుండి లభ్యమగును.

పెచ్చు టెండరును గాని మరి యే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారికి లేదు. గెలుపొందిన టెండరుదారుచే ప్రదర్శింపబడు యే అచ్చు విషయము గాని ఎగ్జిబిటు గాని జనరల్ మానేజరు ఆమోదమునకు లోబడి యుండును. కమీషను యేమియు యివ్వబడదు. కవరుమీద "సెంట్రల్ స్టేషనువద్ద ప్రకటన స్థలము" అని సూపర్‌స్క్రయిబ్ చేసి దినువ సంతకముదారుకు 1951-వ సం॥ ఫిబ్రవరి 28-వ తేది బుధవారము పగలు 12 గంటలకు మించకుండా చేరులాగున టెండర్లను పంపవలెను. పైన తెలిపిన తేదీకిన్నీ వేళకున్ను మించి చేరు టెండర్లు విచారింపబడవు. ప్రకటన స్థలము గురించిన పూర్తి వివరములు దరఖాస్తు మీద దిగువ సంతకముదారునుండి తెలుసుకొనవచ్చును.

పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు,
ఎం. & ఎస్. ఎం. & ఎస్. వి. రైల్వేలు.
18-ఏ. మౌంట్ రోడ్డు, మద్రాసు 2.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్

ఓ. పి. నం. 21 ఆఫ్ 1951.

ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను, ఆంధ్ర ప్రింటర్సు అండ్ పబ్లిషర్సు లిమిటెడ్ విజయవాడ విషయములోను

పిటీషనరు: మద్దాలి వెంకటేశ్వరరావు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, పై కంపెనీ మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరువారిచే వైండింగ్ అప్ చేయబడవలెనని సదరు కంపెనీలో ఒక క్రెడిటరు అయిన మద్దాలి వెంకటేశ్వరరావు మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరువారికి 1951 ఫిబ్రవరి 5-వ తేదీన ఒక పిటీషను దాఖలుచేయగా, సదరు పిటిషను 1951 మార్చి 12-వ తేదీన విచారింపబడుటకు డైరెక్టు కాబడియున్నది. పై ఆక్టుక్రింద కంపెనీని వైండింగ్ అప్ చేయుటకు ఉత్తరువు ఇచ్చు విషయములో సదరు కంపెనీతాలూకు యే క్రెడిటరుగాని కంట్రిబ్యూటరీగాని ప్రతిఘటింపదలచిన యెడల, విచారణ సమయమున స్వయముగా గాని కౌన్సెల్ ద్వారాగాని వకీలుద్వారా గాని హాజరు కావలెను. సదరు కంపెనీయే క్రెడిటరుకుగాని కంట్రిబ్యూటరీకిగాని పిటీషను కాపీ కావలసియున్న యెడల అందుకు నిర్ణయించిన రుసుము చెల్లించి దిగువ సంతకం దారునుండి పొందవచ్చును.

సి. శాంతనాయుడు,
ముదునూరి సీతారామారావు,
మద్రాసు, 20-2-51 | 875, ఎస్ప్లనేడ్, మద్రాసు. పిటీషనరు అడ్వకేట్లు.

గంటల పంచాంగం

వికృతి సం॥ మాఘ శు॥ చతుర్దశి
1951 సం॥ ఫిబ్రవరి 20 మంగళవారం

సూ॥ చతుర్దశి రా 2-31 పూర్వ వ 8-21 వర్జ్యం రా 9-45 ల 11-25 కు.

కు॥ పూర్ణిమ ఫిబ్రవరి 21 బుధవారం

ఖు॥ పూర్ణిమ రా 2-42 అర్ధరా వ 9-29 వర్జ్యం రా 9-48 ల 11-27 కు.

ఆంధ్రపత్రిక

ఓరులేయని యొనరించిన వరవర, యుపయోగ తన మనంబున కగు దా నొరులకు నవిసేయుటనికి పరాయణము పరమదర్శపటములు కెల్లన్. (మహాభారతము)

వికృతి సం॥ మాఘ శు॥ చతుర్దశి

మంగళ వారం

భూమితఖా బ్యాంకులు

దేశీయ పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు అనేక సదుపాయములు చేయుచుండెను. అవసర మేర్పడినపుడు ఆర్థిక సహాయము చేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు ప్రత్యేక కార్పొరేషన్లనుకూడ స్థాపించెను. ఆదాయపు పన్ను భారమును తగ్గించెను. పరిశ్రమల కవసరమైన ముడిపదార్థముల ధరలను కంట్రోలుచేసి, నష్టాలు చేయుచుండెను. ఇన్ని చేసినను పారిశ్రామిక వస్తూత్పత్తిలో పెరుగుదల లేదు.

వ్యవసాయదారులకా ఎట్టి సౌకర్యములు కల్గింపలేదు. పంటకు గిట్టుబాటైన ధరలనైన నిర్ణయింపలేదు. పండించిన ధాన్యమునంతను సేకరించియు, పంటదారులు తమబాధ్యతలను నిర్వర్తించుట లేదనిమాత్రము అధికారులు విమర్శించుచుండిరి. వ్యవసాయదారులకు ఆర్థికసహాయము లభింపచేయుటకు ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను స్థాపింపవలెనను సూచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు తిరస్కరించెను. కేవలము భూమి తనఖాబ్యాంకులనుండి రైతులు ఋణములు పొంది వ్యవసాయావసరములను తీర్చుకొనవలసియున్నది. గత ఆదివారము నగరములో సమావేశమైన భూమి తనఖాబ్యాంకుల వార్షిక సభలో అధ్యక్షుడు శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు సూచించినట్లు ఈ బ్యాంకులైన తగినంతగ రైతులకు ఋణములు ఇవ్వలేకున్నవి.

నూటికి అయిదున్నర రూపాయిల వడ్డీరేటును రైతులనుండి దీర్ఘకాల ఋణములపై వసూలుచేయుట అంత సబబుగాదని వీరూ, మహాసభను ప్రారంభించిన ముఖ్య మంత్రి అంగీకరించిరి. లోగడ రాష్ట్రప్రభుత్వముచేసిన ఋణవిమోచన చట్టము ప్రకారము నూటికి ఆరు రూపాయిలే గరిష్టవడ్డీరేటుగ నిర్ణయమైయున్నది. భూమితనఖాబ్యాంకులుఅర్ధరూపాయి తగ్గించి చేయుచున్న సహాయమెంత?

ఈ వడ్డీరేటు తగ్గించుటకు అవకాశము లేకనో లేదు. అధ్యక్షుడు సూచించినట్లు రిజర్వుబ్యాంకువారు కొంతవరకు సహాయము చేసిన వడ్డీరేటును తగ్గించి రైతులకు ఇప్పటికంటె ఎక్కువగ సహాయము చేయవీలగును. ఈ సందర్భమున ముఖ్యమంత్రి 'వాటాదారుల' క్రమంగ తగ్గించి కేంద్రబ్యాంకు వాటాలన్ని ప్రాంతీయబ్యాంకులవరమే కావలెనని చేసిన సూచనకూడ గమనింపతగినది. ఈ రాష్ట్రప్రభుత్వము భూమి తనఖాబ్యాంకుల అభివృద్ధికి గత 20 సంవత్సరములుగ చేసిన సహాయము ప్రశంసింప తగినదే. కాని ఈ బ్యాంకులు యథార్థమైన 'అగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్' వలె రూపొందవలెనన్న ఇంకను ఎంతో చేయవలసియున్నది. తిరిగి ఆర్థిక మాంద్య మేర్పడులోపునే ఈపని జరిగిన ఆర్థిక మాంద్యమే నివార్యము కాగలదు.

చిత్తూరుజిల్లాలో క్షామనివారణకు రు. 3½ లక్షల గ్రాంటు

తిరుపతి, ఫిబ్రవరి 17: చిత్తూరు జిల్లాకలెక్టరు సి. రామచంద్ర గారు నిన్న నిచ్చట చంద్రగిరి, పుత్తూరు తాలూకాల అధికార్లను కలుసుకొని, క్షామనివారణ విధానములను గూర్చి చర్చలు జరిపిరి.

ఈ జిల్లాలో రోడ్లు నిర్మాణమునకుగాను ప్రభుత్వము రు. 3½ లక్షలను మంజూరు చేసినట్లు కలెక్టరుగారు సభ్యులకు తెలిపిరి. జిల్లా అంతటా ఆయా గ్రామములలో నున్న నిరుద్యోగులను నియమించుచూ, రోడ్డు నిర్మాణ కార్యక్రమము త్వరలో ఆరంభము కానున్నదనిరి. అడవుల పైభాగములలో మాత్రమే లభ్యమగుచున్న పప్పుగ్రాసమును గ్రామస్థులు ఇంటనే తెచ్చుకొని నిలవ యుంచుకోవలసినదని సూచించిరి. సహకార సంఘములు ఇట్టి కసువును సేకరించి న్యాయవిహితమైన వెలకు ప్రజలకు అమ్మవచ్చునని నిరి. ఇతర ప్రాంతములనుండి పప్పుగ్రాసమును తెప్పించదలచుకొన్న వ్యక్తులకు ప్రభుత్వము ఋణముల నీయ సంసిద్ధమై యున్నదనిరి.

మంచి నీటికి, పంట నీటికి, బావుల మరమ్మతు, లేక త్రవ్వడము త్వరలో ఆరంభమగుకొనవని కలెక్టరుగారు తెలిపిరి. నీటికరువు విషమించుపక్షమునసివిల్ సప్లయిస్ వారి లారీలతోనైనా మంచినీటిని యితర ప్రాంతములనుంచి తెప్పించి గ్రామస్థులకు సరఫరాచేయుటకు తగు ఏర్పాట్లు ముందుగానే చేసియుంచమని తాలూకా అధికారులను కోరిరి.

తిరుపతి చుట్టుపట్ల గ్రామములలో నీరు దొరకక ఒక ఆసామి తన 16 జతలఎడ్లను మొన్న తిరుపతికి తోలుకొనివచ్చి నీరు త్రాగించినవిషయము కలెక్టరుగారికి తెలియరాగా, ఆ గ్రామవివరములను సేకరించి, అవసరచర్యల అమలుజరుపమని ఆ గ్రామమునకు సంబంధించిన తహశీల్దారుకు ఉత్తరువిచ్చిరి.

గ్రామప్రాంతములలో లేపనింగ్ రద్దు అమలువలన బియ్యముధర పడి 1 కి 4 అణాలుతగ్గినదని, తిండిగింజలు సరిగా దొరకని కొన్ని గ్రామములలో రిలీఫ్ పనులు ఏర్పరచి, వాని ద్వారా వేరుశనగగింజలుకూడా సరఫరా చేయనగునని సభ్యులు తెలిపిరి.

కలెక్టరుగారు పలనాడు, పుంగనూరు ప్రాంతముల పర్యటనార్థమైవెళ్లిరి. (స్వ.వి.)

ధర్మవరమునకు విద్యుచ్ఛక్తిసప్లయి

ధర్మవరం, ఫిబ్రవరి 17: మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి గౌ॥ భక్తవత్సలం, మద్యనిషేధ శాఖామంత్రి నీలం సంజీవరెడ్డిగారలు నిన్న సాయంకాలం ఇచటికి వచ్చినసందర్భంలో యూనియన్ బోర్డువారు తమ కార్యాలయ భవనంలో స్వాగతపత్రము సమర్పించిరి. స్వాగతపత్రమున చేర్కొనబడిన అంశములకు సమాధానం చెప్పుచూ గుంతకల్లులో ధర్మల్ స్టేషన్ స్థాపనయినతరువాత అచటినుండి అనంతపురమునకు, అచటినుండి, ధర్మవరమునకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుననిరి.

నీటిసప్లయి విషయం చెబుతూ, యిచ్చటి నీటిగొట్టములను హెచ్చించే కార్యక్రమమును పంచవర్ష ప్రణాళికక్రింద తీసుకొనవలసి యున్నదనిరి. చెబువుకట్ట గండిని వచ్చే జూన్‌లోపల పూడ్పించి సరిచేయుదుమని తెలిపిరి.

మానుకోట తాలూకాలో గొంతు కోతలు

కమ్యూనిస్టుల దురాగతాలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 16: శ్రీ. సముద్రం రైల్వేస్టేషనుకు సుమారు 4 మైళ్లలోగల లొట్లనాగారంలో మొన్న రాత్రి సుమారు 9 గంటలకు దాదాపు 150 మంది కమ్యూనిస్టులు ప్రవేశించిరి. ఆ గ్రామ పోలీసుపటేల్ తండ్రి రామలింగయ్యను, ముకుందయ్య అనువానిని కత్తులతో గొంతుకలు కోసిరి. ఒకనికి ప్రాణాపాయమగు గాయములయ్యెను. మానుకోట పోలీసు సర్కిలు యిన్‌స్పెక్టరు జగన్నాథరావుగారు, మరికొందరు సిబ్బందితో నిన్న ఆ గ్రామానికి వెళ్లిరి. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచున్నది. (స్వ. వి.)

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము

గుంటూరు, ఫిబ్రవరి 17: ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము యీ 27 వ తేదీ సాయంత్రం 6 గం॥ లకు మద్రాసులో శుభోదయ బిల్డింగ్సులో జరుగునని మహాసభ ప్రధాన కార్యదర్శి జి. వి. పున్నయ్య శాస్త్రిగారు ప్రకటిస్తున్నారు.

గుంటూరులో సమావేశమైన 25 వ ఆంధ్ర మహాసభ ప్రధాన తీర్మానముప్రకారం ఇండియా ప్రభుత్వమువారు ఆంధ్రప్రజల సంతకాలతో పంపవలసిన విజ్ఞప్తి ముసాయిదా అంగీకరించుట; ఇండియా ప్రభుత్వాధికారుల వద్దకు రాయబారవర్గము పంపుటగురించి నిర్ణయించుట; మద్రాసురాష్ట్ర విభజన సంఘ సభ్యులతో సమాలోచన జరుపుటకు సభ తేదీ నిర్ణయించుట; ఆంధ్రమహాసభ అధ్యర్యాన సర్వతోముఖ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి దోహదమొసగు ప్రణాళికలు తయారుచేయుటకు ఒక ప్లానింగుకమిటీ ఏర్పాటుచేయుట; కార్యాలయం ఏర్పాట్లగురించి ప్రధాన కార్యదర్శి సూచనలు యీ మీదటగు అంశములు కార్యవర్గ సమావేశములో చర్చింపబడును.

జమీందారీలరద్దు: ట్రిబ్యునల్ కార్యక్రమము

మదరాసు, ఫిబ్రవరి 19: విజయనగరం, ఎస్టేట్స్ అబాలిషన్ ట్రిబ్యునల్ 1951 మార్చిలో ఈ క్రిందికార్యక్రమము ననుసరించి ఆయా స్థలములలో సమావేశమవుతుంది.

మార్చి 7 నుండి 10 వరకు మచిలీపట్నం, 12 నుండి 14 వరకు ఏలూరు, 21 నుండి 23 వరకు గుంటూరు, 26, 27 తేదీలు బళ్ళారి, 29, 30 తేదీలు అనంతపురం.

హైదరాబాదు కౌలుదారీ చట్టం

దిగువ ఉద్యోగుల అధికారాల వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17: కౌలుదారీ చట్టం అమలు సందర్భంలో డిప్యూటీ కలెక్టర్లకు, తాసిల్దార్లకు 'డెలిగేట్' అయిన అధికారాలను వివరిస్తూ రెవిన్యూబోర్డువారు నిన్న నొక ప్రకటన చేశారు. ఈ రెండు తరగతుల ఉద్యోగులకూ కలెక్టరు డెలిగేట్ చేసే అధికారాల ననుసరించి, వారుచేసే ఉత్తరువులు కలెక్టరు చేసినట్లు కాదనీ, ఆ ఉద్యోగులు స్వలాభాగా తమకుగల హోదాతోనే చేసినట్లనీ అందులో వివరించారు. ఉత్తరువులపై కలెక్టరుగూడా, తర్వాత రెవిన్యూబోర్డుకూ అప్పీలు చేసుకోవలసి వుండనవనికూడా తెలిపారు.

హైదరాబాదులో పంటల వైనం

హైదరాబాదు గణాంక సేకరణ శాఖ (స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటు) వారు ఈ సంవత్సరం పంటల వైనంసరించి ఈ దిగువ ప్రకటనచేశారు; అదీవరకు 7,34,625 ఎకరాలలో వున్నది. ఇది నిరుటికన్నా 79,493 ఎకరాలు తక్కువ. నాట్ల తిరుణంలో తగినంతవర్షం పడకపోవటమే ఇందుకు కారణం. నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో కొన్నిచోట్ల పైరుకు వర్షం అవసరంగావుంది. మహబూబ్‌నగర్ జిల్లా కొంతమేర పైరు ఎండిపోయింది. నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండజిల్లాల్లో కొన్నిచోట్ల తెగుళ్ళవల్ల పంట నష్టమైంది.

జవార్ 23,81,398 ఎకరాలలో వుంది. ఇదినిరుటికన్నా 63,144 ఎక్కువ. నాందేడ్, బీదర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొన్నిచోట్ల వర్షాలవల్లనూ, పర్భానీ, నాందేడ్ జిల్లాల్లో కొన్నిచోట్ల తెగుళ్ళవల్లనూ పంట నష్టమైంది.

బజ్రాసాగుకింద 9,28,182 ఎకరాలున్నవి. ఇది నిరుటికన్నా 1,01,402 ఎ. ఎక్కువ. రాయచూర్, బీడ్ జిల్లాల్లో కొన్నిచోట్ల దీనికి చెమ్మ అవసరమైవుంది. గుల్బర్గా జిల్లాలో కొన్నిచోట్ల తెగులువల్ల నష్టమైనది.

ఖరీఫ్ మొక్కజొన్న 2,93,010 ఎకరాలలో వుంది. నిరుటి 2,45,044 ఎ. మాత్రమే. నిజామాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో, అకాల వర్షాలు, వర్షాభావంవల్ల, కొన్నిచోట్ల తప్ప ఇతరత్రా పంట తృప్తికరంగానే వుంది.

రాగి పంటకింద 1,04,866 ఎకరాలు వున్నవి. నిరుటికన్నా 5,402 ఎ. ఎక్కువ. మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్నిచోట్ల తప్ప మొత్తంమీద పంట తృప్తికరంగా వుంది. వరంగల్, అదిలాబాద్ జిల్లాల్లో కొన్నిచోట్ల అనావృష్టివల్లా, బీడ్ జిల్లాలో కొన్నిచోట్ల అతివృష్టివల్లా పంట దెబ్బతిన్నది.

కిరాణా వర్తకుల లైసెన్సుల పునరుద్ధరణ

హైదరాబాదు, సికందరాబాదులలో ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తరువు ననుసరించి లైసెన్సులు పొందిన ధాన్యం, కిరాణా వర్తకులంతా లైసెన్సుల పునరుద్ధరణకోసం ఫిబ్రవరి ఆఖరులోగా హైదరాబాదు రేషనింగ డైరెక్టరుకు, సికందరాబాదు రేషనింగ అసిస్టెంటు డైరక్టరుకు దరఖాస్తులు పెట్టుకోవాలని రేషనింగ శాఖవారు ప్రకటించారు. లైసెన్సులు పునరుద్ధరించుకోకపోతే అవి రద్దు అయిపోతాయి. పునరుద్ధరించుకోని లైసెన్సులతో వ్యాపారం చేసేవారిని ప్రాసిక్యూట్ చేస్తారు.

హైదరాబాదు రేషనింగ నిబంధనలు ఫిబ్రవరి 15 గెజటులో సమగ్రంగా ప్రకటించారు.

సికిందరాబాద్‌లో ఆం. సా. పరిషత్ శాఖ

సికింద్రాబాదు పట్టణసారస్వతాభిమానులు, సభ్యులు జనవరి 28 న చివుకుల అప్పయ్యశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమైనారు. కుమార్శ్రీ బుచ్చిపిరయ్యగారు అధ్యక్షుడుగ, చివుకుల అప్పయ్యశాస్త్రిగారు ఉపాధ్యక్షుడుగ, జూటూరి పిరేశంగారు సహాయోపాధ్యక్షుడుగ, బెల్లె సుందరస్వామిగారు కోశాధ్యక్షుడుగ, ధేరం వేంకటనాథశాస్త్రిగారు కార్యదర్శిగ, బలరామాచారిగారు సహాయ కార్యదర్శిగ, మరి 19 మంది సభ్యులుగ, కార్యవర్గ సభ్యులుగ ఆంధ్ర సారస్వత పరిషత్ శాఖను స్థాపించిరి.

నిజామాబాద జిల్లా శాఖకు విద్యామంత్రి రాక

ఫిబ్రవరి 6-న గౌ. బూర్గుల రామకృష్ణారావు (విద్యాశాఖమంత్రి), రాజేశ్వరరావు (జిల్లా కలెక్టరు) గార్లు పరిషత్తు శాఖా కార్యాలయమును సందర్శించిరి. మంత్రిగారిని శాఖా కార్యదర్శి యం. వేంకటాచార్యులు ఆహ్వానించిరి. శాఖ ఉపాధ్యక్షుడు వి. యల్. శాస్త్రిగారు మంత్రిగారికి కార్యకర్తలను పరిచయముచేసి, సన్మాన పత్రము సమర్పించిరి. మంత్రిగారు పరిషత్తు వయోజన విద్య విషయమై వివిధా కృషిచేయవలెననిరి. ఈ సమావేశములో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రుక్మారెడ్డి తా. కా. అధ్యక్షుడు జి. నారాయణరెడ్డి, మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు గార్లు మొదలగు ప్రముఖులు పాల్గొనిరి.

మైసూరు న్యాయశాఖ విభజన

బెంగుటూరు, ఫిబ్రవరి 18: మైసూరుసంస్థానంలో ప్రభుత్వంనుండి న్యాయశాఖను వేరుచేసే విషయంలో మైసూరు ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేస్తుందని ప్రముఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఈరోజునచెప్పారు.

తుమకూరు న్యాయవాదులసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా ప్రకటించారు: "ఈవిషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వంచే నియుక్తులైన మైసూరు న్యాయమూర్తి శ్రీ టి. యన్. మల్లప్ప తమ నివేదిక తయారుచేశారు. ఆయన తన ప్రతిపాదనలను త్వరలోనే ప్రభుత్వానికి అందచేయనున్నారు."

పార్లమెంట్ సమావేశం వాయిదా

(1 వ పేజీ తరువాయి)

కలలోనైనా ఊహించలేదు. ఖుర్షీద్‌లాల్ గారు రాకపోక సౌకర్యాలశాఖలో సహాయ మంత్రిగా చేసింది లగాయతూ, నిజానికి ఆయనే మంత్రి నేనే సలహాదారూ అయిపోయాం.

ప్రధాన మంత్రి, రఫీఅహ్మద్ కిద్వాయ్ గారలు పలికిన సానుభూతి వాక్యాలతో తాను హృదయపూర్వకంగా ఏకీభవిస్తున్నానని చెప్పి, ఖుర్షీద్‌లాల్ గారి సంస్మరణార్థం సభికులు ఒకక్షణం మౌనంగా నుంచోవాలని స్పీకరు జి. వి. మావ్‌లంకర్ గారు విజ్ఞప్తి చేశారు. సభికులు శ్రద్ధాంజలి సమర్పించిన తరవాత సభ వాయిదా పడింది.

అంత్యక్రియలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఈసాయంకాలం 4-30 గంటలకు శ్రీఖుర్షీద్‌లాల్ భౌతిక శరీరానికి జరిపిన ఈ అంత్యక్రియలలో భారత ప్రధానిపండిట్ నెహ్రూ, కేంద్రమంత్రులు, పార్లమెంటు అధ్యక్షులు శ్రీ మావ్‌లంకర్, సాయుధబలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పుష్పాలతో అలంకరించిన ట్రక్కులో ఆయన భౌతిక శరీరాన్ని ఊరేగింపుతో శ్మశానానికి తీసుకొని వెళ్లారు. ఊరేగింపు రెండు మైళ్ల పొడవున ఉన్నది. ఆ ట్రక్కు వెనక కారులో పండిట్ నెహ్రూ, ఖుర్షీద్‌లాల్ సతి ఆయన బంధువులు ఉన్నారు.

ఈ ఊరేగింపు యమునాఘాట్ చేరుకున్న తరువాత 5-15 గంటలకు శ్రీ ఖుర్షీద్‌లాల్ భౌతిక శరీరానికి దహన సంస్కారం చేశారు.

అంత్య క్రియలలో పాల్గొన్న అందరిలో దైన్యం మూర్తీభవించినట్లు ఉన్నది రఫీ అహ్మద్ కిద్వాయ్‌కి. ఏడుస్తున్న ఖుర్షీద్‌లాల్ పిల్లలను చితివద్దకు పండిట్ నెహ్రూ తీసుకొనివెళ్ళారు. ఆయన ఖుర్షీద్‌లాల్ సతిని, పిల్లలను ఓదార్చడానికి చాల పర్యాయాలు ప్రయత్నం చేశారు.

రాజేన్‌బాబు సంతాపం

లక్నో, ఫిబ్రవరి 18: ఖుర్షీద్‌లాల్ ఆకస్మిక మరణ వార్తవిని, రాజేన్‌బాబు ప్రధాని నెహ్రూకు ఈ కింది సంతాప సందేశాన్ని తంతివార్త ద్వారా పంపారు:-

"ఖుర్షీద్‌లాల్ ఆకస్మిక మృతిని గురించి మీరు పంపిన టెలిఫోన్ వార్త విని నిర్జాంతపోయాను. నిన్న నేకదాఆయనను పాకిస్థాన్‌లో హైకమిషనర్‌గా నియమించే ప్రసక్తి వచ్చింది! పరిపాలనలో సామర్థ్యం కనబరచిన ఒక మంత్రిని ప్రభుత్వం కోల్పోయింది. ఆయన కుటుంబానికి నాసానుభూతి తెలుపుతున్నాను."

పండిత గోవింద వల్లభ్‌పంత్ సంతాపం

లక్నో, ఫిబ్రవరి 18: లక్నో దర్శించే నిమిత్తం వచ్చిన శ్రీ ఖుర్షీద్‌లాల్ కుమారుడు, కుమార్తె నేటి అపరాహ్నం ఇక్కడినుండి విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

ఖుర్షీద్‌లాల్ మృతివల్ల సంతాపం తెలియపరుస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రముఖమంత్రి పండితి గోవింద వల్లభ్‌పంత్ ఇలా ప్రకటించారు:- "ఆయన ఆకస్మికంగా మరణించడం హృదయ విదారకమైన సంఘటన. ఖుర్షీద్‌లాల్ ఇంకా యువకుడు. భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన ప్రముఖపాత్ర వహించాడు. స్వాతంత్ర్య సముపార్జనా నంతరం జీవితాంతం వరకు దేశాన్ని భక్తితో సేవించాడు. ఆయన పిల్లలు ఇప్పుడే ఢిల్లీకి బయలు దేరారు. ఆయన పిల్లలనుకాని, ఆయన భార్యనుకాని ఏలా ఓదార్చాలో నాకు తెలియడం లేదు."

ఇండియా ప్రభుత్వ ఉపమంత్రి శ్రీకుర్షీద్‌లాల్ మరణమునకు సంతాప సూచకముగ తంతి తపాలా అడ్మినిస్ట్రేటివు కార్యాలయములు 19 తేదీ సోమవారం పనిచేయలేదు.

హైద్రాబాదులో ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

హైద్రాబాదు, ఫిబ్రవరి 19: ఖుర్షీద్‌లాల్ మృతికి సంతాపసూచకంగా హైద్రాబాదులోని ప్రభుత్వ కార్యాలయాలను, విద్యాలయాలను నేడు మూసివేశారు.

తగులుప్రాంతాలకు ఆహార ధాన్యాల సరఫరా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18: ఈసంవత్సరం ఫిబ్రవరి 7 వ తేదీతో అంతమైన వారంలో భారతి ప్రభుత్వ ఆహారశాఖ తనలు ప్రాంతాలకు 52,050 టన్నుల ఆహారధాన్యాలు సరఫరాచేసింది. ఈమొత్తంలో తిరువాన్కూరు-కొచిన్ సమూహ్యకు 17,950 టన్నులు, బొంబాయికి 6,150 టన్నులు, బీహారుకు 6,600 టన్నులు, మద్రాసుకు 3,600 టన్నులు చేరినవి. తితిమ్మాప్రాంతాలకు 17, 750 టన్నుల ఆహారధాన్యాలు లభించినవి.

కాయకష్టం చేసేవారికి 16 అవున్సుల రేషన్

మదరాసు, ఫిబ్రవరి 19: ఈనెల 25 తేదీ నుండి కష్టజీవులకు 16 ఔన్సుల రేషను ఇచ్చుటకు మదరాసు ప్రభుత్వము వారు నిశ్చయించిరి. రాష్ట్రములో ఈతరగతి క్రింద 2 లక్షల కార్డులున్నవనియు, ఇందుకు నెలకు 600 టన్నులు బియ్యము అదనముగ కావలసి వుండునని అంచనా వేసిరి. ఇండియా ప్రభుత్వమును ఈ అదనపు కోటాను సప్లయిచేయవలెనని రాష్ట్రప్రభుత్వము కోరియుండెను. వారి అంగీకారమునకు లోబడి ప్రభుత్వము వారు కష్టజీవులకు 16 ఔన్సులు ఇవ్వవలెనను నిర్ణయమును ఈనెల 25 నుండి అమలుజరుపుటకు నిశ్చయించిరి.

కస్తూరిబా స్మారక దినం

బొంబాయి, ఫిబ్రవరి 19: ఫిబ్రవరి 22 న యిక్కడ కస్తూరిబా స్మారక దినం జరుగుతుంది. బహిరంగసభ ఏర్పాటుచేశారు.

మదరాసు ఫిల్మ్ అభివృద్ధి నిమిత్తం ఆంధ్రప్రాంతాల ప్రొడ్యూసర్లనకు, మలబారులో వేరొక ఫిల్మ్‌కును విస్తరింపవేసిరి.

కమ్యూనిస్టు దాడివైఫల్యం

(1-వ పేజీ తరువాయి)

సమితి సైనిక పరిశీలకులు భావించడంలేదు.

నిన్నటిరోజున ఈ రంగంలోను, అన్ని ప్రాంతాలలోను సమితిసేనలు శత్రు ప్రతిఘటన లేకుండా ముందుకు పోగల్గినట్లు అమెరికన్ అష్టమ సైన్యకార్యాలయం ప్రకటించింది. బ్రిటిషు సైన్యాలు సేవూల్‌కు ఆగ్నేయంగానూ, తూర్పుగానూ ముందుకు నడిచాయి. కింహో ద్విపకల్పంలో టర్కీ తాలూకు గస్తీదళాలు దురుకుగా పని చేస్తున్నాయి. ఛిప్యాంగ్ ప్రాంతంలోను, వాన్‌జూ ప్రాంతంలోను సమితి తాలూకు ఇతర బలాలు ముందంజ వేశాయి.

సేవూల్ ప్రాంతంలో కమ్యూనిస్టు శతఘ్నులు కొంతఅలజడిని కల్గిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక పోరాటం అన్నది ఈ రంగం అంతటిలోనూ ఎక్కడనన్నా జరిగితే అది చెర్చాల్ దగ్గరే నని చెప్పాలి. రెండు పటాలాల కమ్యూనిస్టులుఉదయాన్న యుద్ధంలోకి ఊరికారు గాని, మధ్యాహ్నానికల్లా ఆయుధం అయిపోయింది.

గత రాత్రితో కొరియాలో తాకిడి, పరుగు పుచ్చుకోవడం, దండయాత్రలలో నాలుగో యాత్రగా పేర్కొనదగిన కొత్త ఎదురు దాడుల సన్నాహం అంతా సన్నగిల్లి పోయింది. తిరిగి సమితి బలాలు ఉత్తరాభి ముఖంగా నడక ప్రారంభించాయి. ముఖ్యంగా వాన్‌జూ ప్రాంతంలో కమ్యూనిస్టులు బాగా ముందుకు త్రోసుకొచ్చారు గాని, నేడు ఆ కమ్యూనిస్టులతో నైనావారు మాయమై, ఉత్తర కొరియన్‌లు కొద్దిగా కన్పిస్తున్నారు. పెద్ద పెద్ద దాడులుగూడా ఏ మీజరగడంలేదు.

ఛిప్యాంగ్, వాన్‌జూలమధ్య కమ్యూనిస్టులు వెనక్కి తగ్గి హడావిడిలో వదిలిపోయిన యుద్ధపరికరాలు, తినుబండారాలు ఎన్నో సమితిసేనల చేతుల్లో పడ్డాయి. కమ్యూనిస్టుల

INFANTONE

పసి బిడ్డలకు ఇన్‌ఫెన్‌టోన్

సంతుష్టి కలుగచేయును

హైదరాబాద్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్.

సేల్స్ డిపో: 20, పెంకటాచలం మొదలి వీధి. పార్కు టౌను, మదరాసు

గడియారాలు

గోల్డ్‌రకం స్విస్ వాచీల క్రొత్త స్టాకు మాకు యిటీవలే చేరినది. మంచి కండిషన్‌లో మీద యింకేమీ అంటకు విలువైన కొనవలెను. వివరములకు:

Phillips Watch Co.,
P. B. No. 6751, BOMBAY 22.

కాల్గేట్

టూత్ పౌడరు



దీనితో దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును.

BUY A DRY BATTERY RADIO

MODEL IB-358

5 VALVES DRY BATTERY SET



Rs. 390/-

క్రొత్త సంవత్సరపు క్రొత్త అపరు

ఈ వాచీలు వెనుకటి తక్కువ ధరలకే యివ్వబడును. ప్రతి వాచీలోను దానికి తగిన ఆధునిక మగు స్టెయిన్‌లెస్ స్టీల్, క్రోమియం లేదా రోల్డ్‌గోల్డ్ గొలుసు ఉచితంగా యివ్వబడుతుంది. (ప్లాస్టిక్ స్ట్రాపులవల్ల చెడుపు కలగదుచేత) ఈ 5, 7 జూయల్సు స్విస్ వాచీలన్నీ 4 యేండ్లు గ్యారంటీ. 15, 17 జూయల్సు స్విస్ వాచీలు 7 యేండ్లు నిర్దిష్టంగా పనిచేస్తవి. అవి అందమైన మకమలు పెట్టెలో, వ్రాత మూలకమగు గ్యారంటీ సర్టిఫికెటులో పంపబడును. పోస్టేజి, ప్యాకింగు అమ్మకంపన్ను ఉచితము.

ఉచితము

ఒకసారి రెండు వాచీలు ఆర్డరిస్తే ఒక అందమైన కలము, పెన్సిల్ సెట్టు, డయరీ ఉచితంగా యివ్వబడును. 3 వాచీలకు ఒక అందమైన షాక్ ప్రూఫ్ రైల్వే టైం కీపరు, రేడియం డయల్ రోల్డ్ గోల్డ్ జేబుగడియారము, రోల్డుగోల్డు గొలుసుతో ఉచితంగా యివ్వబడును, నాలుగు వాచీలు కొంటే, ఒక అందమైన డబుల్ క్రోమియం, స్క్వేర్ టేబిల్‌క్లాక్ లేదా ఒక స్విస్ ట్రావెలింగ్. అలారం టైంపీసు, రేడియం డయలుతో యివ్వబడును, ప్రతి వాచీతో అందమైన రంగుగల ప్లాస్టిక్ కాలెండరు 1951 సం॥పుది యివ్వబడును.

రౌండ్ సెంటర్ సెకండ్, సరిచేసుకోదగిన గొలుసుతో (సైజు 10½)

క్యాటలాగు నెం.	జూయల్సు	ధర
601 క్రోమియం స్టీల్‌బ్యాక్	జూయల్సు	24
602 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	,,	27
605 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	44
672 క్రోమియం స్టీల్‌బ్యాక్	15	50
673 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	55
676 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	70

రౌండ్, చిన్నపేపు, సరిచేసుకోదగిన గొలుసుతో (సైజు 8¾)

క్యాటలాగు నెం.	జూయల్సు.	ధర.
613 క్రోమియం స్టీల్‌బ్యాక్	5	28
614 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	31
615 పూర్తి రోల్డుగోల్డు కేసు	5	33
616 క్రోమియం స్టీల్‌బ్యాక్	7	33
617 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	37
679 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	60
680 20 మైక్రోన్సు గోల్డు కేసు	15	70



చదరం షేప్ సరిచేయదగిన గొలుసుతో (సైజు 8¾)

653 క్రోమియం స్టీల్‌బ్యాక్	జూయల్సు	29
654 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	,,	32
656 10 మైక్రోన్సు గోల్డు కేసు	5	45
657 10 ,, మందంగ్లాసుతో	5	48
719 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	55
720 20 మైక్రోన్సు గోల్డు కేసు	15	60
722 20 మైక్రోన్సు గోల్డు కేసు సెంటర్ సెకండుతో	15	74

వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్, డస్టుప్రూఫ్, అంతిమాగ్నెటిక్ (సైజు 9¼) సెంటర్ సెకండ్, సరిచేయదగిన గొలుసుతో

724 క్రోమియం స్టీల్‌బాక్ అందమైన ఫ్లాట్‌షేప్, రేడియం డయల్	15	75
725 రోల్డుగోల్డు స్టీల్‌బాక్ అందమైన ఫ్లాట్‌షేప్, రేడియం డయల్	15	80
726 20 మైక్రోన్సు గోల్డుకేసు అందమైన ఫ్లాట్‌షేప్, రేడియం డయలు	15	85



అలారం టైంపీసు నం. 599

778 బేబి టైంపీసు	18
771 బేస్ మాడల్ అలారం టైంపీసు (సైజు 4")	26
773 స్విస్ తయారు అలారంటైంపీసు ,,	22
772 ఫ్రాన్సుమాడల్ అలారంటైంపీసు ,,	28
777 మెడానా టైప్ అలారం క్లాక్ సైజు 3" ఫ్లాస్టిక్ రేడియంయలుతో	35



స్త్రీల స్క్వేర్ (సైజు 8¾)

స్త్రీల గోల్డాండ్‌లర్ షేప్-బ్రేసులెట్‌తో		
736 క్రోమియం స్టీల్‌బ్యాక్	5	48
737 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	53
738 క్రోమియం స్టీల్‌బ్యాక్	15	65
739 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	70
740 20 మైక్రోన్సు గోల్డు కేసు	15	82
741 రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	89

ASIA WATCH HOUSE

DIRECT IMPORTERS OF WATCHES

A 14, SADASHIVE LANE P. B. 3607, GIRGAUM, BOMBAY-4.

ADAPEX

జపాన్‌ని కలుపుకుంటూ పసిఫిక్ 'రక్షణ' వ్యవస్థ?

కానబెరా సమావేశంలో నిశ్చయమైనట్లు అభిజ్ఞవర్గాల విశ్వాసం

కానబెరా, ఫిబ్రవరి 19: జపాన్‌ని కలుపుకుని పసిఫిక్ 'రక్షణ' వ్యవస్థ నొకదానిని ఏర్పాటు చేయటానికి కిందటివారం అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల ప్రతినిధులు ఇక్కడ జరిపిన సమావేశంలో గట్టి ఘనాదులు వేయబడినవని పరిశీలకులు తెలియజేస్తున్నారు. ఈ నాలుగు రోజుల సమావేశం తిరవాతి వెలువడ్డ అధికారప్రకటన 'జపాన్ ఆయుధధారణ మీద ప్రత్యేక చర్చలు జరగలేదనీ, ఆ విషయమై చర్చించే అదను ఇంకనూ రాలేదనే ఇక్కడ భావించబడుతున్నది.

కానబెరా చర్చలలో అమెరికా సంచార రాయబారి డలెస్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల విదేశాంగమంత్రులు పాల్గొన్నారు. ఈసమావేశపు ప్రధాన నిర్ణయాలలో, తగిన తరుణం వచ్చినప్పుడు జపానుకు సమితిలో సభ్యత్వం ఇవ్వాలని ప్రతిపాదించటానికి చేయబడ్డ నిర్ణయం ఒకటని తెలుస్తున్నది. ఒక వేళ ఆప్రయత్నం విఫలమయినప్పటికి జపానికి సమితి సభ్యత్వం ఉన్నట్లే వ్యవహరించి, జపాన్‌ను కూడా కలుపుకుంటూ పసిఫిక్ 'రక్షణ' వ్యవస్థనొకదానిని ఏర్పాటు చేయాలని పథకం వేయబడ్డదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నారు.

బ్రిటన్ స్థానంలో అమెరికా

అంతేకాక యీ సమావేశంలో జరిగిన మరొక నిర్ణయం ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలో రక్షణ విషయంలో అమెరికా పెట్టుకునే సంబంధాలను బలపరచవలెనని, దీనిని పట్టి ఈ దేశాల రక్షణ బాధ్యతనుకూడా అమెరికా వహించి, ఇదివరకు బ్రిటన్ ధరించిన పాత్రను నిర్వహించగలదని తెలుస్తున్నది.

"ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లు ఇకనుంచీ అమెరికాకు మరింత సన్నిహితంగా ఉండగలవు. ఈ మార్పు బ్రిటన్ ఆమోదంతోనే జరుగుతున్నది." అని ఒక ఉన్నతాధికార వర్గం వెల్లడించినది.

జపాన్ శాంతిసంధి

వాషింగ్టన్‌లో రాయబారాలకు టోకియో ప్రతినిధివర్గం

టోకియో, ఫిబ్రవరి 17: జపాన్ ప్రధాన మంత్రి షిగేరుయోషీదా జపాన్ మంత్రివర్గపు ప్రతినిధులను వాషింగ్టన్‌కు పంపుతాడని తెలుస్తున్నది. జపాన్ శాంతిసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్‌ఫాస్టర్ డలెస్ టోకియోలో ప్రారంభించిన సంప్రతింపులను ఆ ప్రతినిధివర్గం వాషింగ్టన్‌లో కొనసాగిస్తుంది.

మంత్రివర్గపు ప్రతినిధివర్గం ఏప్రిల్ నెలలో ఇక్కడినుండి వాషింగ్టన్‌కు బయలుదేరుతుందని కూడా విశ్వసనీయమైన వర్గాలవారివల్ల తెలుస్తున్నది.

శాంతిసంధి జరుపుకొనడానికి వలసిన ఏర్పాట్లు చేయడానికి, అనంతరం జపాన్, అమెరికాల ఆర్థిక సహకారానికి ఆ ప్రతినిధి వర్గం కృషిచేస్తుందట.

ప్రతినిధివర్గంలో సభ్యులుగా ఆర్థికమంత్రి ఇషిడా, యోషీదు ప్రత్యేక సలహాదారు జిరోషిరసు ఉంటారని జపాన్ పత్రికలలోని వార్తలవల్ల తెలుస్తున్నది.

డలెస్ చర్చల సమాప్తి

జపాన్ పునరాయుధధారణ ప్రసక్తి రాలేదని ప్రకటన

కానబెరా, ఫిబ్రవరి 18: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్‌ఫాస్టర్ డల్స్ ఆస్ట్రేలియా, న్యూజీలాండుల విదేశాంగ మంత్రులతో జరిపిన సంభాషణలు సమాప్తమైనవి. ఈ సంభాషణలలో "జపాన్ పునరాయుధధారణ విషయమై ఎట్టి ప్రతిపాదనలపైనా చర్చలు జరుగలేదని" ప్రకటించారు.

జపాన్‌తో శాంతి సంధి జరుపుకొనడం గురించి, పసిఫిక్ ప్రాంతపు దేశాల భద్రత గురించి సంభాషణలు జరిగినట్లు ఈ సందర్భంలో వెలువడిన ప్రకటనలో ఉన్నది.

దానిలో ఇంకా ఇలా ఉన్నది: "నిర్ణయాలు తీసుకొనడం జరుగలేదు. ఈ సంభాషణల పర్యవసానంపై ఈ మూడు దేశాలప్రభుత్వాలకు నివేదించడం జరుగుతుంది."

జాన్‌ఫాస్టర్ డల్స్ పెర్సీస్పెండర్, ఎఫ్. డబ్లియు డోయిగ్లు జపాన్ శాంతిసంధి పైగత గురువారం సంభాషణలు ప్రారంభించారు.

జర్మనీ పునరాయుధధారణ

పోలిష్ రాయబారి హెచ్చరిక

బ్రసెల్స్, ఫిబ్రవరి 17: "జర్మనీ ఆయుధ పునర్ధారణ అంతిమంగా యుద్ధానికి దారి తీయగలదు" అని బెల్జియమ్‌లోని పోలిష్‌మంత్రి అలెగ్జాండర్ క్రాజూస్కీ ఈ రోజున హెచ్చరించారు.

బెల్జియమ్, హాలండు, లక్సెంబర్గు, డెన్మార్కులకు పోలెండు ఇటీవల పంపిన లేఖపై పత్రికావిలేఖరులతో గోష్ఠిలో వ్యాఖ్యానిస్తూ ఆయన ఇలా చెప్పారు:—జర్మనీలో సైనికవాదం పునరుద్ధరింప బడుటంవల్ల ఈ చిన్న దేశాలకే ఎక్కువనష్టం సంభవిస్తుంది. అందువల్లనే పోలెండు ఈ రాజ్యాలను హెచ్చరించింది.

"అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు సాధ్యమైనంత త్వరలో సమావేశమై, ప్రపంచ శాంతిరక్షణకు కృషి చేసే బాధ్యత కృషి చేయవలసినదని బెల్జియమ్‌ను పోలెండు అభ్యర్థించింది."

స్వాతంత్ర్యరక్షణప్రాధాన్యం

రాజేన్‌బాబు ఉద్బోధ

లక్నో, ఫిబ్రవరి 18: నేడు లక్నోపౌరులు భారతీయ ప్రభుత్వాధ్యక్షులైన డాక్టరు రాజేంద్రప్రసాదుగారికి లక్నోపౌరులాదరించిన సన్మానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగినదు ఉపన్యసించిరి. ఈ సన్మానపత్రమును నండి భిరిణలో పెట్టి ఇదివరకు పరిషియాలో భారతరాయబారిగా పనిచేసియుండిన సయ్యదు అలీ జహీరుగారు రాజేంద్రప్రసాదుగారికి సమర్పించిరి. ఈ సన్మానపత్రమునకు రాజేంద్రప్రసాదుగారిట్లు బదులుచెప్పిరి:

మనము స్వాతంత్ర్యమును సంపాదించుటకు ఎంతో పట్టుదలగా శ్రమపడితిమో నేడు యీ ప్రజాస్వాతంత్ర్యమును కాపాడుకొనుటకును, మనజీవిత ఉద్దేశములను ఉన్నతస్థాయిలోనికి తెచ్చుటకొరకును అంతే పట్టుదలతో మనమిప్పుడు కృషిచేయవలసి యున్నాము.

మన స్వాతంత్ర్యమును మనము సాధించితిమనుదా అని నిశ్చింతగా నిద్రపోవుటకు వీలు లేదు. ఇదివరకుకంటె మనమెక్కువ త్యాగమును కృషిని చేయవలసియున్నది.

దేశమంతటను ఎన్నికలు జరుగనున్నవి. ప్రజలు తమ వోటును సక్రమంగా వినియోగించవలెను. ప్రత్యేక మతసంఘముల ప్రాతినిధ్యము రద్దుచేయబడినది. అల్పసంఖ్యాక సంఘములవారు తమ సంఘముయొక్క హక్కులు సౌకర్యములు హరింపబడినవని మనోవ్యథ నొందునట్లుగా ఏదిన్నీ జరుగకూడదు. మనము యీ ఎన్నికల మూలంగా నూతన ప్రజాస్వామ్య ప్రభుత్వమును నెలకొల్పుచున్నాము. ఇది ప్రపంచమునకు మార్గదర్శకముగా నుండునట్లు చూడవలెను. ఇతర దేశాలలో రక్తపాతమువల్ల ప్రజాస్వాతంత్ర్యము సాధింపబడెను. కాని మనము గాంధి మహాత్ముని నాయకత్వమున శాంతియుతముగా స్వాతంత్ర్యమును సాధించితిమి. సత్యము అహింసల ద్వారా సాధింపబడిన స్వాతంత్ర్యమిది. మన దేశములో కలిగిన ఈ మార్పు అంతఃపరిపక్వమువల్ల కలిగిన మార్పుగాని బాహ్యపరికల్పితమైనదికాదు. అందువల్లనే మనము సాధించిన శాంతి అభ్యుదయము సుస్థిరములైయున్నవి. మనము సాగించవలసిన ఉత్తర నిర్మాణ కార్యక్రమమునందు విశేషత్యాగము చేయవలసియున్నాము. త్యాగమే మోక్షమార్గమని భారతజాతి నమ్ముచున్నది.

మన చిరకాలానుగత సంప్రదాయము ననుసరించి మన సరివారు అన్నములేక ఆక్రోశించి మరణించుటకు మనముసహింపజాలము. ప్రభుత్వ సహాయమును నమ్ముయుండక మనమే కష్టించి శ్రమపడి యెక్కువ ఆహార సస్యమును పండించవలెను.

ఈ సభకు ఉత్తర ప్రదేశ గవర్నరైన మోడీగారును ముఖ్యమంత్రి పండిత గోవింద వల్లభపంతుగారును ఉత్తరప్రదేశ శాసనసభల అధ్యక్షులునుకూడా హాజరైరి.

లక్నోకు రాజేన్‌బాబు రాక

లక్నో, ఫిబ్రవరి 18: రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేటి ఉదయం విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్ మోడీ, ముఖ్యమంత్రి పంత్ మొదలైన ప్రముఖులు రాజేన్‌బాబుకు స్వాగతం చెప్పారు. మహారాష్ట్ర సైనికదళం గౌరవ వినాసం జరిపింది.

చిత్రకళకు ప్రభుత్వపోషణ

డా॥ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఇదివరలో రాజులు చిత్రకళను పోషించుచుండెడివారు. ఇప్పుడు మనము స్వాతంత్ర్యము చేకూరుట చేత చిత్రకళను ప్రభుత్వమువారు పోషింపవలసి యున్నది' అని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గారు నేడిచ్చట అ. భా. చిత్రకళా ప్రదర్శనమును ప్రారంభించుచు చెప్పిరి.

ఈ ప్రదర్శనములో 280 మంది చిత్రకారులు పంపిన 400 పైగా చిత్రములను ప్రదర్శించిరి. వీనిలో అధికభాగము తైలచిత్రములు. 2వేల రూపాయలుచేయు 17 రోక్కం బహుమానములను ఈ సంవత్సర మొసంగిరి. అధ్యక్షుని బహుమానము, రజతపళ్లెరము శ్రీ ధీరేంద్రనాథ బ్రహ్మగారికి వెళ్లెను. ఈయన 'చాతుర్వర్ణ్యము' అను తైలచిత్రమును ప్రాచ్య సంప్రదాయము ననుసరించి రచించిరి.

అధ్యక్షులు ఉపన్యసించుచు చిత్రకళ కేవలము ప్రకృతి అనుకరణముగా నుండరాదని రి. ప్రకృతి సౌందర్యమును, ప్రకృతి రహస్యమును ఆవిష్కరించు చిత్రములే ఆనంద మొసంగుననిరి. తాను చిత్రకళా విమర్శకులు కాకపోయినప్పటికి, సుందరమైన వస్తువుతనకు ఆనందము చేకూర్చునని రి. ఆనందము వల్ల ఒడలు పులకరించునట్లు చేయు చిత్రమే ఉత్తమ చిత్రమనిరి. ఇప్పుడు ప్రభుత్వ భవనములో అంగ్ల చిత్రములే విస్తారముగా నున్నవని అధ్యక్షుడు చెప్పుచు వీటి స్థానే భారత చిత్రములతో ప్రభుత్వ భవనమును అలంకరించుటకు చిత్రకారులు తనకు తోడ్పడ వలెనని కోరిరి.

శ్రీ ఉదయశంకర్ కోర్కె

ప్రపంచ ప్రసిద్ధి నొందిన భారత నర్తకుడు శ్రీ ఉదయశంకర్‌గారు నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు భారత దేశములో చిత్రకళా కేంద్రమును నిర్మించి అభివృద్ధి చేయుటకు భారత ప్రభుత్వమువారు పూనుకొన వలెనని చెప్పిరి. ఈ కేంద్రము భారత కళా సంప్రదాయముల ననుసరించ వలెననిరి. భారత చిత్రకళా సంప్రదాయములు శీఘ్రముగా క్షీణించుచున్న సమయమున వాటిని పునరుద్ధరించుట అవసరమనిరి.

ఆసియా రాజకీయసితి

సిడ్నీ, ఫిబ్రవరి 18: ఆసియాలో రాజకీయ వాతావరణం మారింది కాబట్టి, ఆ మార్పుకు అనుకూలంగా మనంగూడా మన దృక్పథాన్ని మార్చుకోవడం అవసరమని సర్ ఏబ్లర్ డెన్నింగ్ నేడిచ్చట ఉద్ఘాటించారు. బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో ఈయన అతి ప్రముఖుడైన ఉద్యోగి.

ఇవ్వాళ్ల ఈయనను జాన్ ఫాస్టర్ డుల్లెస్ గూడా చూచి మాట్లాడారు. కాని ఏమి మాట్లాడింది చెప్పలేదు.

'ఆర్థిక విప్లవమే హరిజనుల అభివృద్ధికి మార్గం'

కేంద్ర కార్మికశాఖ మంత్రి జగజీవనరామ్ ఉద్బోధ

ఇటీయా, ఫిబ్రవరి 18: దేశంలోని అందరు జీవప్రజలతో కలసి, అందరి క్షేమానికై పోరాడవలసినదని కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ జగజీవనరామ్ నిన్నటి రోజున హరిజనులను ఉద్బోధించారు.

ఇంపరాజ్‌జిల్లా నిమ్నజాతుల సంఘ సప్తమ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు:—

"భంగీలు ఇకముందు పాయఖానాలను శుభ్రం చేయకూడదు. భంగీలు చేస్తున్న పని ఉత్తమమైన సాంఘిక సేవగా పొగడుతున్నవారే ఈ పని చేయాలి.

"హరిజనుల సమస్య ఆర్థిక సంబంధమైనదే కాని సాంఘిక సంబంధమైనది కాదు. అందువల్ల ఆర్థిక విప్లవంద్వారానే హరిజనులు అభివృద్ధి పొందగలరు. దేశంలోని భూస్వామ్య పద్ధతిని, సామాజిక వ్యవస్థాస్వరూపాన్ని మార్చుచేయాలి. లేకపోతే వర్గపోరాటం, సాయుధ విప్లవాలద్వారా స్వప్రయోజనం సాధించగోరేవారు ఈ తరగతి ప్రజలను ఉపయోగించుకుని, దేశంలో శాంతిని భంగపరచగలరు."

ఆగ్నేయాసియా అభివృద్ధి

కొలంబో, ఫిబ్రవరి 17: ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధి పథకాన్ని సక్రమంగా నిర్వహించగలందులకై "అంతర్జాతీయ సంప్రతింపుల సంఘం" కనీసం ఏడాది కొకసారైనా—అవసరమైతే అంతకంటేకూడా తరచుగానూ—సమావేశం అవుతూ వుండాలని ఒక సబ్‌కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ చేసిన ఈసిఫార్సునూ, యింకా తక్కిన ప్రతిపాదనలనూ పరిశీలించటానికి అంతర్జాతీయ సంప్రతింపుల సంఘం ఈవేళ యిక్కడ సమావేశం అయింది.

సంప్రతింపుల సంఘం ఏటేటా వార్షిక నివేదికలను మధ్యమధ్య అవసరమైన ఇతర నివేదికలనూ ప్రచురిస్తూవుండాలనీ కమిటీకి ఒక సెక్రటేరియట్‌కూడా వుండాలనిన్నీ సబ్‌కమిటీవారు సిఫార్సు చేశారు. ఆయా దేశాలకు నికరంగా ఎంతో సహాయం లభ్యం అవుతుందో నిర్దిష్టంగా తెలుసుకోకుండా తొందరపడి ఇప్పట్నుంచి ఇతర వివరాలు నిర్ణయించటం మంచిదికాదనికూడా వారు అభిప్రాయపడ్డారు. కమిటీ సమావేశం ఇవాళ పూర్తిఅవుతుందని మొదట అనుకున్నారుగాని పూర్తికాలేదు. సమావేశం వారంలోకూడా జరుగుతుంది.

ఆసియా దూరప్రాచ్యసంఘం

లాహోర్, ఫిబ్రవరి 17: ఆసియా దూరప్రాచ్య ఆర్థికకమిషను విద్యుచ్ఛక్తికి వేరొక సబ్ కమిటీని పెయ్యాలనీ, కమీషన్ కార్యాలయంలో విద్యుచ్ఛక్తి సెక్షన్‌అంటూ ప్రత్యేకంగా ఒక సెక్షన్‌పెట్టి, ఆ సెక్షన్‌ను నడపడానికి ఒక నిపుణుణ్ణి నియమించాలనీ, ఈ కమీషన్ తాలూకు వాణిజ్య పారిశ్రామిక సంఘం వారు ఈ వేళ సిఫార్సుచేశారు.

ప్రతిదేశమూ తన ఆదాయ ఆర్థికావసరాల చేరిజును తయ్యారుచెయ్యాలనీ, విదేశాలు సహాయం చేయదలుచు కున్నప్పుడు ప్రత్యేకంగా ఆయా ప్రాజెక్టులకోసం అనిగాక మొత్తం అవసరాలనుబట్టి అనుగుణంగా సహాయంచెయ్యాలనీ వారు సిఫార్సుచేశారు.

సాంకేతిక విషయాలలో సలహా యిస్తూ వుండడానికి ఆర్థిక కమీషన్‌కు ఆయా దేశాలకుమధ్య అనుసంధాతలుగా వుండడానికీ, సాంకేతిక నిపుణులను నియమించాలని కమిటీ అభిప్రాయపడింది. పారిశ్రామిక వ్యవస్థల నిర్వహణలో ఇతరదేశాలకు, ఆసియాదేశాలకు మధ్యవున్న తారతమ్యాన్ని పరిశీలించి, ఇక్కడివాటి అభివృద్ధికి మార్గాలు సూచించాలి అనికూడా వారు అన్నారు.

రష్యన్‌ప్రతినిధి నెమ్మినా మాట్లాడుతూ విదేశాల ప్రాబల్యం పుణ్యమాఅని ఆసియాదేశాలు తమ స్వంత ప్రజలవద్దవున్న పెట్టుబడినే తాము సమీకరించుకోలేక పోతున్నవనీ, ఆసియాదేశాలనుంచి విదేశాలు ముడిసరుకు దోచుకుపోతున్నాయనీ అన్నారు.

ఇటలీ కమ్యూనిస్టుపార్టీలో విభేదాలు

రోం, ఫిబ్రవరి 18: ఇటలీ కమ్యూనిస్టు పార్టీలో రవరవలు బయలుదేరి చాలామంది సభ్యులు అందులో బయటపడటం ఇప్పుడు మరీ ఎక్కువైపోయింది.

కమ్యూనిస్టు పార్టీలో ఇంతవరకువున్న పార్టీజాన్స్ అసోసియేషన్ సభ్యులు చాలామందిన్నీ, ఆ అసోసియేషన్ అధ్యక్షులున్నూ గూడా తమ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చేసారు.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 19:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరకు	
1-కి ఎఫ్‌వర్డుకొన్ను సేల్సుటాక్సుతోనహా	రు.78-2-0
పెట్లా బంగారు తులం	115-2-0
మామూలు బంగారు	113-8-0
వీరవెండి తులం	100-కి (రెడి)
	196-8-0
వెండి తులం	1-కి 2-0-0.
నేరుగా సగ్గ: (531 పౌ 1-కి ఎక్సుటోస్టు గిడ్డంగులు మెట్రిస్ - సేల్సుటాక్సుతో జహా) కొండి కోర మాండల్	రు. 220-0-0
	221-0-0
వేరుశనగ మూడో ఎక్సుపెల్లర్ బిలో 3% యస్. యస్. ఎ.	రు. 457. 458
పెంకాడు మూడో (37½ పౌనులు గల రద్దా) ఒకటికి క్విలాన్	రు. 41-8-9

ఆముదం

500 పౌనులు గల బారువ ఒకటికి "వరపాలాపుపేట"	మార్కెట్ నిలకడ లేదు.

పంచదార

"హోస్‌పేట" (2 అందపు)	రు. 91-0-3

బొంబాయి, స్టాక్ ఎక్స్‌ఛేంజి శనివారం మూసివేయబడినది.

సెకండరీ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయుల అకౌంట్సుపరీక్షల వాయిదా

మద్రాసు, ఫిబ్రవరి 18: స్థానిక సంస్థలక్రింద నున్న సెకండరీ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు అకౌంట్స్‌లో 1951 ఏప్రిల్ నెలలో జరుగవలసిన పరీక్షలు వాయిదా వేయబడినవి. పరీక్షలు తిరిగి యెప్పుడు జరిగేదీ, దరఖాస్తులు యెప్పుడు పంపుకోవలసినదీ తరువాత ప్రకటింప బడును.

గ్యారంటి స్టెయిన్‌లెస్ ఉక్కు సామానులు

ఎల్లప్పుడు కాంతిగా నుండి మాయవు



ప్రతి యింటికి, హోటలుకు, హాస్టలుకు ఆస్పత్రికి, కాంటీనుకు కావలసిన సమస్త సామగ్రి సప్లయి చేయబడును.

నాజూకైనవి. చౌక. ఆరోగ్యవంతమైనవి, చాలకాలం మనును.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

21 - 2 - 51

తప్పక చదవవలసిన వ్యాసాలు:

"ధనమూల మిదం జగత్"-రథ—శ్రీమతి ఎస్. రత్నమ్మ.

"కీర్తిదాహం"—నాటిక—డాక్టరు గాలి బాలసుందరరావు.

"కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో"-సీరియల్ నవల.

"నిర్దోషి"-చిత్ర సమీక్ష.

ఇంకా-

రాజకీయాలు, బొమ్మరిల్లు, సినిమా వగైరా శీర్షికలతో, అందమైన బొమ్మలతో ఆకర్షవంతంగా వెలువడుతోంది.

ఎంత ఉత్సాహము!

జనులయొక్క ఓటుమేర దీనియొక్క

శ్రేష్టతకు కారణములు:-

* ఇది తాతా కంపెనీ తయారు
* స్వచ్ఛమైన శాకపు నూనెలతో తయారైనది
* ప్రీతికరమైన సువాసన
* ఎక్కువ నురుగు.

ఇందుచేతనే

హమాము

ప్రతి యొకరికి ప్రియమైన సబ్బు.



ది తాతా ఆయిల్ మిల్స్ కం. లి.

చిన్న బిళ్లలు అన్ని చోట్ల దొరకును.

కోట్లకొలది జనుల బాధ నివారిణి



తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, వాళ్ళనొప్పి, కీళ్ళనొప్పి మరియు నరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

అనాసిన్ కంటె ఎక్కువ గుణమునిచ్చు. తొందరగా బాధ నివారించు మందు వేరొకటి దొరకదు. శాస్త్రయుక్తముగా చేర్చబడిన నాల్గు చురుకైనమందులు వినాసిటిన్, క్వినైన్, కఫీన్ అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్. అనాసిన్ లోగలవు. యివి సేవించినవెంటనే నొప్పి తొలగి కొలది నిముషములలోనె విశ్రాంతికల్గును. నిన్నటి నీబాధ నేడు నిన్ను అనాసిన్ ను కొనునట్లు చేయుగాక! అనాసిన్ ప్రతియొక్కరి అందుబాటులో నున్నది ప్రతి నొప్పియు దానిచే నివారణ కాగలదు.

అనాసిన్

TRADE MARK REGISTERED

బిళ్లలు

14 మాత్రల ట్యూబులయందు
50 మాత్రల సీసాలందు
2 మాత్రల పాకీటులందు

ఇండియాలో తయారుచేయువారు: జియోఫ్రిమానర్సు అండ

increased output

హెచ్చు దిగుబడి

ఎలక్ట్రిసిటీతో పనిచేయు ఈ బలిష్టమైన హెవీ-డ్యూటీ ప్లెయిన్ కిర్లోస్కర్ లేథ్-షిమోగా నెం. 2 అమర్చుకొన్నచో, నిశ్చయంగా దిగుబడి హెచ్చును. కార్బైడ్ టిప్ పనిముట్లు వాడుకవల్ల పూర్తి ప్రయోజనం పొందేట్లు యీ లేథులు తయారుచేయబడినవి. నిమిషమునకు 200 నుండి 800 ల స్పీడులవరకు భారీ కోతలు కోయవచ్చును. అనగా, మీ ఉత్పత్తిలో హెచ్చు దిగుబడి. దీనిని మీ ప్రస్తుతపు పనుల పాపు అనుభవముతో పోల్చి చూడండి.

పట్టం పైన ఎత్తు సెంటరు 9¼"— పట్టం పొడవు 8'—10"

పూర్తి వివరములకు
దూన్యు ఫాక్టరీలకు వ్రాయండి.

మైసూరు కిర్లోస్కర్ లిమిటెడ్.
హరిహర్ (మైసూరు స్టేట్)

AIL

ఎయిర్ వేస్ యిండియా

ఇపుడు ప్రయాణము చేయు స్థలాలు:

బగ్డోగ్రా
(డార్జిలింగ్‌కు విమానము — మోటారు సర్వీసు)
గౌహతి, డిబ్రుగర్,
డక్కా
భువనేశ్వర్, విశాఖపట్నం,
మద్రాసు, బెంగుళూరు,
నాగపూర్, బొంబాయి.

డార్జిలింగ్, గౌహతి (షిల్లాంగ్) డక్కానుండి మీరు ఆరోజునే నాగపూర్, బొంబాయి చేరుకోవచ్చును.

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

"నేను పళ్లతరబడిని మెక్లీన్స్ వాడుతున్నాను నా నిత్యకృత్యాలు దీని తోనే ప్రారంభిస్తున్నవి"

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

అమ్లాలను విరిచివేసి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

అనుకరింపశక్యంకాని ప్రత్యేక సూత్రం ప్రకారం తయారైన మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు జగద్విఖ్యాతి గాంచినది. దీనికి కారణాలు: ఇది మిక్కిలి పరిశుభ్రమైనది. పంటిమీది మరకలు తొలగించుటలోను, నోటిని శుభ్రపరుచుటలోను శక్తివంతంగా పనిచేస్తుంది. వాడు నపుడు అప్లవకరమైనది, పరిమళభరితమైనది.

కోట్లకొలది ప్రజలు అలవాటుగా నిత్యం మెక్లీన్స్‌తో దంతధావనచేస్తూ తమ నిత్యకృత్యాలను ప్రారంభిస్తున్నారు.

నేడే మెక్లీన్స్ కొనండి!

క్రీడారంగం

రంజీట్రాఫీ క్రికెటు టూర్నమెంటు

కలకత్తా, ఫిబ్రవరి 18: రంజీ ట్రాఫీ క్రికెటు టూర్నమెంటు తూర్పు ప్రాంతి ఫైనల్సులో పశ్చిమ బెంగాలుకుపరోల్కా గుకు జరుగుచున్న ఆటయందు నేడు ఆట మూడవ రోజున పశ్చిమ బెంగాలు జట్టు బాటింగు చేయటం కొనసాగించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి రెండు వికెట్ల నష్టమునకు 293 పరుగులు చేసిరి. ఎస్. బోసు 82 పరుగులుచేసి అవుటయ్యెను. పి. రాయ్ 158 పరుగులతో అవుట కాకుండా ఉండెను. ఈ ఆట రేపటితో పూర్తి కానిలదు. హోల్కారు జట్టు మొదటి ఇన్నింగ్సులో 515 పరుగులు చేసియుండెను. బెంగాలు జట్టు మొదటి ఇన్నింగ్సులో ఇంతకు ఎక్కువ చేసినచో గెలువగలదు.

సింహళం క్రికెటు ఆట 'డ్రా'

కొలంబో, ఫిబ్రవరి 18: కామన్వెల్తు జట్టునకు, సింహళీజట్టునకు మొన్న ఇక్కడ ప్రారంభమైన క్రికెటు ఆట నేడు 'డ్రా' అనుటతో ముగిసినది. కామన్వెల్తు మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లకు 444, రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లకు 111 పరుగులుచేసి డిక్లేర్ చేసిరి. సింహళం జట్టు మొదటి ఇన్నింగ్సులో 255 రెండవ ఇన్నింగ్సులో ఆట నిలిపివేసే సమయానికి 9 వికెట్లకు 226 పరుగులు చేసిరి.

మద్రాసు ఫుట్‌బాల్ పోటీ

మద్రాసు, ఫిబ్రవరి 19: మద్రాసు యునైటెడ్ క్లబ్బువారు నడుపుతున్న ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న సాయంకాలం ఎం. ఎస్. ఎం. రైల్వే అథిలెటిక్ అసోసియేషన్ జట్టు సింకోజట్టును ఒకగోలు చేసి ఓడించెను.

దక్షిణభారత జోనల్ స్నూకర్

చెన్నపురి ఆంధ్రమహాసభవారు నడుపుతున్న దక్షిణభారత జోనల్ స్నూకర్ ఛాంపియన్ షిప్పునందు ఆదివారంనాడు సి. కె. మురుగేశ మొదలియార్, ఎన్. కృష్ణమూర్తిని 67-34, 52-20 ఫ్రేములలో ఓడించెను.

ఏలూరుక్లబ్బు బిలియర్డ్సు

ఏలూరు, ఫిబ్రవరి 18: ఏలూరు క్లబ్బు బిలియర్డ్సు టూర్నమెంటు యీనెల 26నుండి ప్రారంభమవుతుంది. దరిఖాస్తుల గడువు యీ 20 తో ముగియును.

ఉత్తర భారత టెన్నిస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఉత్తర భారత టెన్నిస్ ఛాంపియన్ షిప్పునందు నేడు సింగిల్సు ఫైనల్సులో ఇఫ్తికార్ అహమ్మద్ నరేష్‌కుమార్‌ను ఓడించెను. మిక్స్‌డ్ డబుల్సు ఫైనల్సునందు ఇఫ్తికార్ అహమ్మద్ మిస్ షీలా ప్రేమ్‌సందీత్, మిసెస్ రోడ్రిగ్స్‌లను ఓడించిరి. అడపిల్లలు సింగిల్సు ఫైనల్సులో మిస్ ఊర్మిళా తిపార్ మిస్. నందాను ఓడించెను. జూనియర్ సింగిల్సు ఫైనల్సునందు భాస్కర్ మీనన్, జె. ఎం. ఖన్నాను ఓడించెను.

ఉత్తర భారత టేబుల్ టెన్నిసు

ఉత్తరభారత టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పునందు ఆదివారంనాడు సింగిల్సు ఫైనల్సులో ఆర్. ఛండారి, కె. జయంత్‌ను ఓడించెను. డబుల్సు ఫైనల్సులో ఆర్. ఛండారి, కె. జయంత్‌లు ఓమ్ ప్రకాష్, ఆర్. బి. ఎల్. సక్సేనాలను ఓడించిరి. మిక్స్‌డ్ డబుల్సు ఫైనల్సు నందు ఆర్. ఛండారి, మిసెస్ రాజగోపాలన్‌లు, కె. జయంత్, మిస్ షీలాకే శవానిలను ఓడించిరి.

మద్రాసు రేసులు

మద్రాసు, ఫిబ్రవరి 19: గిండీలో నిన్న జరిగిన గుర్రపు పందెముల ఫలితములు ఇట్లున్నవి:

హుబ్లిప్లేటు 6 ఫ. 1. ఫ్రిన్సెస్ ఆఫ్ హిందూస్తాన్ 2. వింగ్ కమాండర్ 3. పర్ప్రెయిజింగ్. టోట్ రు 54 గెలుపునకు రు 18,18,16 స్థానములకు.

కర్నూలు ప్లేటు 5 ఫ. బఫెల్లో 2. స్నోమెయిడెన్ 3 కోల్డు పోల్డర్ టోట్ రు 40. గెలుపునకు రు 14,36,14 స్థానములకు.

విజయనగరం ప్లేటు 5 ఫ. 1. స్కైహిల్ 2. మిస్ కీరట్ 3. బాసిలీన్ టోట్ రు 110 32,40,22 స్థానములకు.

ట్యూటికొరిన్ ప్లేటు II డివిజన్ 7ఫ. 1, పెట్రిషియా 2. కళ్యాణ్ 3 స్టార్ ఆఫ్ సేతు టోట్ రు26 గెలుపునకు రు. 14,12,20 స్థానములకు.

కలకత్తాకప్ 7 ఫ. 1 ఫ్లేమింగ్ ప్రిన్స్ మూల్లో డెడ్‌హీట్ టోట్ ఫ్లేమింగ్ మీద రు 56 గెలుపునకు రు 44 స్థానములకు ప్రిన్సు మూల్లోమీద రు 26 గెలుపునకు రు 26 స్థానములకు.

ట్యూటికొరిన్ ప్లేటు 1 డివిజన్ 7 ఫ. 1. పెన్సిలిన్ 2. లవ్ లీమైట్ 3. గ్రేహౌన్సు టోట్ రు 110 గెలుపునకు రు 34,18,16 స్థానములకు.

కొలంబో ప్లేటు 7 ఫ. 1. విండ్సర్ నైట్ 2. జేం విత్తూర్ 3 కింగ్ ఆఫ్ డైమండ్స్ టోట్ రు 64 గెలుపునకు రు 20,22,24 స్థానములకు.

వీట్నాం మంత్రివర్గం

సైగాన్, ఫిబ్రవరి 18: ఇంతవరకు 30 గోలలుగా వీటోనాంలో ప్రవర్తిల్లుతున్న రాజకీయ ప్రతిష్టంభనను తాను పరిష్కరించినట్లున్నూ, త్వరలోనే తన కార్యక్రమం ఏమిటో ప్రకటింపనున్నట్లున్నూ, ప్రధాని ట్రాన్‌వాన్‌హుయ్ నేడు ప్రకటించారు.

తాను ఇప్పుడు ఏర్పాటుచేయబోతున్న మంత్రివర్గంలో 20 మంది బౌద్ధ మంత్రులు ఉంటారని ఆయన విడుదలచేసారుగాని, వారి పేర్లు ఏమిటో చెప్పలేదు. వచ్చే మంగళవారంనాడు ఆ పేర్లను ప్రకటించగలనని మాత్రం ఆయన హామీ ఇచ్చారు.

ఢిల్లీలో శిశు అపహరణము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఢిల్లీయందలివివిధ భాగములలో అపహృతి శిశువులు 18 మంది దొరికిరి. ఊరంబాగునుండి శిశు అపహర్తలను అనుమానముపై పోలీసులు 12 మందిని అరెస్టు చేసిరి. పిల్లలు బడినుండి యింటికి తిరిగివచ్చు సమయమున నేరస్థులు వారిని ఎత్తుకుపోవు చుండిరని చెప్పుచున్నారు.

'దేశంలో మతసామరస్యం అవసరం'

షేక్ అబ్దుల్లా ఉద్బోధ

గ్వాలియర్, ఫిబ్రవరి 17: భారతదేశముపై తమకు భక్తి ప్రపత్తులు కలవని కాశ్మీర్ ప్రజలు చెప్పు మాటలను భారతి ప్రజలు యింకను నమ్మకుండుట తనకు సంతాపము కలిగించుచుండెనని, భారతి ప్రజలు అనుమానగ్రస్తులై యుండినంత మాత్రముచేత కాశ్మీరుప్రజలు నిరుత్సాహము జెందక గాంధీసుపోర్కులను నిర్దేశించిన మతి సామరస్య మార్గమును దీక్షతో అవలంబించెదరని కాశ్మీరు ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా గారు యిచ్చట కాంగ్రెసు వర్కర్లసభలో నపన్యసించుచు చెప్పిరి.

భారతదేశముపండలి వివిధ మతములవారు సమరస భావమున జీవించినప్పుడే కాశ్మీరు పోరాటమునకు తోడ్పడినవా రగుదురని షేక్ అబ్దుల్లాగారు చెప్పిరి. భారతదేశములో మతసామరస్యమున్నదనియు పాకిస్థాన్ భారత దేశముపై ద్వేషముతో సాగించుచున్న దుష్ప్రచారమునకు ఆధారమేలేక పోవునని ఆయన చెప్పెను. భారత దేశములో మెజారిటీవారు మైనారిటీని బాగా చూడవలెనని ఉద్బోధించిరి. గాంధి మహాత్ముని సిద్ధాంతములను త్రికరణ శుద్ధిగా అనుసరించ వలెనని అబ్దుల్లా గారు ఉద్బోధించిరి. దొంగ బజారు వ్యాపారస్థులు దేశమునకు పరమ శత్రువులనిరి. పండితే నెహ్రూగారి వైదేశిక విధానమును సమర్థించిరి. భారత దేశములోచేర కాశ్మీర్ ప్రజలు కృతనిశ్చయులై యున్నారని, ఆయన ఉద్ఘాటించెను. నెహ్రూ నాయకత్వము యెడల అచంచల విశ్వాసమును ప్రకటించెను.

హరిజనపెండ్లి ఊరేగింపుకు సవర్ణుల ఆటంకము

గ్వాలియర్, ఫిబ్రవరి 17: భార్ జిల్లా బాగడ్ గ్రామములో హరిజనుల పెండ్లి ఊరేగింపును సవర్ణ హిందూముూక ఆటకాయించి, వారిపై దాడిచేయుటచేత పెండ్లివారిలో కొందరికి బలమగుగాయములు తగిలెనని యిచ్చటికి వార్తలు వచ్చినవి. పెండ్లికొడుకు గుఱ్ఱము నెక్కి ఊరేగుటకును, బాండు వాయిద్యమును కొను సవర్ణులు అక్షేపించిరని తెలియుచున్నది.

న్యూగినీలో భూకంపం: అగ్నిపర్వత ప్రకోపం

పోర్టుమోరెస్బీ, ఫిబ్రవరి 18: న్యూగినీలో నేడుదయము తెల్లవారు జామున భూకంపము సంభవించెను. యెండ్రి, దాయిరోపీ, సోసేరా మొదలైన పట్టణములు గజగజ లాడెను. అటు పిమ్మట ఒకగంట నేపయిన తిర్వాత ఉదయము 9 గంటలకు లామింగుటను అగ్ని పర్వతం ప్రకోపించెను. 60 వేల అడుగుల ఎత్తుకు పొగలెగ జిమ్ముచున్నవి. ఇంతవరకు జనవష్టము కలిగినట్లు వార్తలు రాలేదు. క్రిందటి మాసం యీ అగ్ని పర్వతం ప్రజ్వలించి నప్పుడు 4 వేల మంది మరణించిరి.

ఢిల్లీసమీపాన భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఢిల్లీకి 69 మైళ్లదూరంలో స్వల్పంగా భూమి కంపించినట్లు స్థానిక సీస్మోగ్రాఫ్ యంత్రం సూచించింది.

పరిశ్రమలలో కార్మికుల సంఖ్యాబలం

మొత్తం జనాభాలో నూటికి ఒకవంతు మాత్రమే

కలకత్తా, ఫిబ్రవరి 17: "భారతదేశంలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య 30 లక్షలు మాత్రమే. ఇది దేశంలోని జనసంఖ్యలో నూటికి ఒక వంతుకన్న తక్కువగా ఉన్నది" అని భారతి వాణిజ్యమండలి ప్రచురించిన వివరణలో ఉన్నది.

ఈ కాలంలో ఒకదేశపు జీవితంలో పరిశ్రమలు వహించే ప్రధానపాత్రను వివరిస్తూ ఆ ప్రచురణ ఇలా సూచించింది:—

"పరిశ్రమలకు ఇలో ధికమైన రవాణా సౌకర్యాలు కల్పించాలి. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన ముడిసరకుల సరఫరాకు వసతులు కల్పించాలి. కార్మికులు, కార్మిక నాయకులు తమపైనున్న గురుతరమైన బాధ్యతలను గుర్తించేటట్లు చేయాలి. కంట్రోల్సును చరిలయిన పద్ధతిలో అమలుపరచాలి. పన్నుల విధానాలను మార్చు చేయాలి."

"1948-49 లో జాయింట్ స్టాక్ సంస్థలు మొత్తం 195 కోట్ల రూపాయల లాభం ఆర్జించినవి. వాటిలో పెద్దసంస్థలు ఆర్జించినది 142 కోట్ల రూపాయలు. ఈ సంస్థలు ప్రత్యేక పన్నులరూపంగా 74 కోట్ల రూపాయలు చెల్లించినవి."

రేడియో

ఫిబ్రవరి 21 బుధవారం

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 సంగీతశకల 7-30 సుహేంద్రవాడ బాపన్నశాస్త్రి. 8-0 ఆంగ్లమున వా॥ 8-15 గీతావళి బాపనీలాలు మాదవపెద్ది రామస్వామి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 విద్రవాణి (రి) కీలుగుర్రం. కృష్ణప్రేమ. జీవితం. గుణసుందరి కథ. గృహప్రవేశం. మై సిస్టర్. జేలా. యూ రి. నజ్మా. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ఎస్. వి. మల్లయ్యభాగవతార్ (రి) 1-50 తెలుగున వా॥ 2-0 పేటువు నిలయవిద్యాంసురు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 పి. రామశర్మ. వీణ 6-0 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 సానిక వ్రకటనలు. వాతావరణము 6-30 గ్రామముల కార్యక్రమం ప్రజారోగ్య ప్రబోధము సామూదాయక క్రీడావ్యాయామ సంఘములు. ప్రసంగం. సామూగరిటీలు గేయము. విశేషాలు ప్రకటనలు తరలు వాతావరణము. 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం గోవ్యాధిపోషాభ్యానము (భోజరాజీయము) పురాణ కాలక్షేపం పిరిపుపు విశ్వేశ్వరశర్మ. 7-30 (ఎ) వలె. 7-45 కొనగోలుతనము కథ ఆహారపు లు ప్రసంగం కస్తూరి నారాయణమూర్తి. 8-0 అడ్డాలపిల్ల నాటిక 8-30 (ఎ) వలె. 9-30 పిఠాపురం సత్యనారాయణ క్వారిసెట్ 10-0 శాస్త్రీయసంగీతం (రి) రాజం. పుచ్చనం. లక్ష్మి. ఎన్. పి. వసంతకోకిలం. ఎం. ఎస్. సుబ్బలక్ష్మి. 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష. 7-20 వయోలిన్ వాద్యము. 7-30 హెచ్. కిదారు. 8-0 ఆంగ్లమున వా॥ 8-15 దాగ్రా. ఘజల్. ఆరిఫ్ రవూఫ్. 8-30 గీత 8-40 ఖయాల్ భజన్.

మ॥ 12-30 రాగోంకాదర్బార్ (రి) 1-0 సాక్ సంగీత్ (రి) 1-10 స్వరమంజరి (రి) 1-30 ఆంగ్లమునవా॥ 1-40 నాదతరంగిణి (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం. 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక వ్రకటనలు 6-20 ఖయాల్ నిషాల్ హుస్సేన్ ఖాన్. 6-45 గ్రామసీమ భజనగోష్ఠి 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ వల్లె పదావళి బృందగానము వ్యవసాయ విషయములు సంబాషణ విశేషాలు మార్కెట్ రేటలు వాతావరణము. 8-15 నేటి హైద్రాబాద్ ఆంగ్లమున ప్రసంగం. 8-30 ఘజలిన్ ఆరిఫ్ రవూఫ్. 8-40 రాగ్. నిషాల్ హుస్సేన్ ఖాన్. 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 శ్రోతలు కోరిన రికార్డులు. 10-15 ముగింపు.

అస్సాంలో డిప్యూటీ మంత్రుల నియామకం

గౌహతి, ఫిబ్రవరి 18: అస్సాం లో నెంటనే ముగ్గురు డిప్యూటీ మంత్రులను నియమిస్తారని నేడు ఇక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం పార్లమెంటరీ కార్యదర్శులుగా వ్యవహరిస్తున్న శ్రీ మహేంద్ర మోహన్ చౌదరి, శ్రీ హరేశ్వర్ దాస్, శ్రీ పూర్ణానంద చేటియాలను డెప్యూటీ మంత్రులుగా నియమిస్తారట.

ఒక వారంరోజులలో వారు ప్రమాణం కూడా స్వీకరిస్తారు.

శ్రీ గోపీనాథ్ బార్డోలాయ్ నిర్యాణంతో అస్సాం ప్రభుత్వ మంత్రుల సంఖ్య 8 నుండి 7 కు తగ్గినది. ఆయన స్థానంలో మరొక మంత్రిని నియమించడం జరుగుదు. మరి ఇరువురు, ముగ్గురు డెప్యూటీ మంత్రులను కూడా అతిత్వరలో నియమిస్తారని తెలుస్తున్నది.

డెప్యూటీ మంత్రుల పదవులను నిర్వరసడానికి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆమోదం తీసుకొనడం జరిగినది.

శిరోజవర్ధిని

సహజసిద్ధంగా శిరోజములను పెంచుటకు తోడ్పడును

ప్రతి ఎండ్రుకలొక్క అడుగుభాగంవరకు పోయి కుదుళ్లనుండి సహజసిద్ధంగా దానిని బాగుపరచునట్లు శిరోజవర్ధినిలోని ద్రవ్యములు సున్నితముగా కలుపబడినవి.

దీనిలో వాడిన ద్రవ్యములవల్ల ఎండ్రుకలు తిరిగి బలము పొందును. శిరోజముల ఆరోగ్యము పెంపొందును. సహజ కాంతి తిరిగి చేకూర్చు, తల దర్శంవిూద చుండు, మంట మొదలైనవి దేర్చవచ్చు.

శిరోజవర్ధిని

వాడు విధము

ఒక ఔన్సు శిరోజవర్ధినికి మంచి రకము కొబ్బరినూనెగాని, నువ్వుల నూనెగాని కలిపి బాగా కదలించండి. మీకు నాటిలేని తలనూనె లభించును.

అన్ని షాపుల్లో దొరుకుతుంది.

ఏమియా కెమికల్ ప్రొడక్టు.

మంచి ఆరోగ్యమునకు ప్రవేశపెట్టిన "అడమిన్"

(హెచ్చు పొటెన్సీ విటమిన్ ఆయిల్)

కాప్సూల్సు

25-50-100 కాప్సూల్సు గల సీసాలలో దొరకును

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కోళికోడ్.

ఇండస్ట్రీస్ & కామర్సు డిపార్టుమెంటు, మద్రాసు గవర్నమెంటు.

SISTA'S - GO - 12

మాకు యిష్టం లేక పోయినప్పటికీ

ఎల్. జి. ఇంగువ సవరణధరలు

1 పౌ॥	రు.	3--6-0
½ ,,	,,	1-12-0
¼ ,,	,,	0-14-6
1 శేరు	రు.	2-6--0
½ ,,	,,	1--4-0
¼ ,,	,,	0--9-6
1 పలం	,,	0--4-6

1951 ఫిబ్రవరి 19 తేది నుండి

వ్యాపార పరిజ్ఞానులను బట్టియు ముడిసరుకుల రొక్కయు కంటె యినర్ల రొక్కయు హెచ్చుధరలను బట్టియు, దినవ త్రైమాసిక [redacted] ముగా, 1951 ఫిబ్రవరి 19 నుండి అ[redacted] వచ్చేలాగున అన్ని ప్యాకింగులలోను

ఎల్. జి. ఇంగువ ధరలను పెంచవలసి వచ్చినదని ప్రకటించుచున్నాము.

LALJEE GODHOO & CO.,
లాల్‌జీ గాధు అండ్ కో.,
సౌకార్‌పేట, ఫోన్: 2948, మద్రాసు 1.
హెడ్డాఫీసు: బొంబాయి. బ్రాంచి: కుంభకోణము.

ఫైజర్ పెనిసిలిన్
(PFIZER PENICILLIN)
మెడికల్ దుకాణదారులకు స్టాకులలో నుండి వెంటనే దొరకును.
పెనిసిలిన్ G క్రిస్టలిన్ 1, 2, 5 లక్షలు.
ప్రోకేన్ పెనిసిలిన్ G
అక్యూయస్ ఇంజెక్షనుకు, 3L/CC 1CC, 5CC, 10CC సీసాలు.
నూనె రూపంలో ప్రోకేన్ పెనిసిలిన్ G
(సాదా గాని, 2% అల్యూమినియం మోనోస్టియేట్‌తో గాని)
3L/CC, 1CC, 10CC సీసాలు.
ప్రొనా పెన్ 4 లక్షలు
పెనిసిలిన్ బిళ్ళలు ½, 1 లక్ష
"రికార్డు టైప్" బ్రిటిషు సిరంజీలు-అంతా గాజు జపాన్ సిరంజీలు
2CC, 5CC, 10CC
ఫైజర్ డిహైడ్రో స్ట్రెప్టోమైసిన్
1 గ్రాం సీసాలు
జపానీస్ ధర్మామీటర్లు త్వరలో రానున్నవి.
జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
వివరములకు:
ఇన్‌టర్నేషనల్ ఇంపోర్టు కార్పొరేషన్,
32, శెంబుదాస్ వీధి, జి. టి. మద్రాసు.
ఫోన్: 55024. Grams: "INTRAC"

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

కండలు తిరిగిన నిండుస్వరూపం, ఉజ్జ్వలశక్తిమయమైన ఉష్ణరక్తం, ఆరోగ్య చిహ్నమైన అధికబలములకు, "జీవామృతం"

ఆయుర్వేద పునరోద్ధారకుడు

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు 17.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., G. T. Madras.